# శుభోదయం

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి: సంపుటి : 01, సంచిక : 180, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) శనివారం - 07 - సెప్టెంబర్ - 2024


### ఈ దేశాన్ని ముగ్గురు నలుగురు
## వ్యాపారవేత్తలు నడుపుతున్నారు

అమిత్ షా తనయుడు జై షాపై రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు

జీవితంలో క్రికెట్ బ్యాట్ పట్టని జై షాకు క్రికెట్ లో అత్యున్నత పదవి అంటూ రాహుల్


2

## ముఖ్యమంత్రులు రాజులేం కాదు

సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ప్రభుత్వాధినేతలైన ముఖ్యమంత్రులు తమనుతాము పూర్వకాలంలో రాజుల మాదిరిగా భావించుకోవద్దు

అలాంటి అధికారిపై ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రేమ ఎందుకు


2

### భూమికి తిరిగి వచ్చేందుకు
## సిద్ధమైన బోయింగ్ స్టార్‌లైనర్..

స్పేస్‌క్రాఫ్ట్‌లో సునీతా విలియమ్స్ వస్తున్నారా..?

ఢిల్లీ: ఆస్ట్రోనాట్ బారీ విల్మోర్‌తో కలిసి భారత సంతతికి చెందిన


2

### పింఛన్ల పంపిణీలో కీలక మార్పు దిశగా ఏపీ సర్కార్ అడుగులు


2వ

- సామాజిక పింఛన్ల పంపిణీలో అవకతవకలకు ఆస్కారం లేకుండా సరికొత్త పద్ధతి
- అత్యాధునిక ఎల్ ఆర్‌డీ (రిజిస్టర్డ్) ఫింగర్‌ప్రింట్ స్కానర్ల కొనుగోలు
- దీనికోసం గ్రామ, వార్డు సచివాలయ శాఖకు రూ. 53కోట్ల కేటాయింపు
- అక్టోబర్ నుంచి 1.34లక్షల కొత్త స్కానర్లతో పింఛన్ల పంపిణీ

# మీ పాలనా దక్షత స్ఫూర్తిదాయకం

- డ్రోన్‌తో వరద బాధితులకు ఆహారం...
- సీఎం చంద్రబాబును మెచ్చుకుంటూ పవన్ స్పెషల్ ట్వీట్!
- ఆ ఫొటోలను ఎక్స్ వేదికగా పంచుకున్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- మీ నుంచి చాలా నేర్చుకోవాలి సర్ అంటూ చంద్రబాబుపై జనసేనాని ప్రశంసలు
- మీ మాటలతో మరింత ఉత్తేజాన్ని కలిగించారు: చంద్రబాబుకు థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్
- మీ పాలనా దక్షత స్ఫూర్తిదాయకం అంటూ బదులిచ్చిన పవన్ కల్యాణ్
- ప్రజలను ఆదుకోవడం వ్యక్తిగతంగా నా కనీస బాధ్యత అంటూ ట్వీట్





### చంద్రబాబుకు త్రుటిలో తప్పిన ప్రమాదం

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబుకు త్రుటిలో ప్రమాదం తప్పింది. చంద్రబాబు గురువారం ఈ మధ్యాహ్నం బుడమేరు ప్రవాహాన్ని పరిశీలించేందుకు మధురానగర్ వెళ్లారు. వరద నీరు సరిగా కనిపించకపోవడంతో రైల్వే ట్రాక్ పైకి ఎక్కారు. ఆయన వెంట చంద్రదండు కార్యకర్తలు కూడా నడిచారు. చంద్రబాబు కాలినడకన రైలు వంతెన పైకి వెళ్లి బుడమేరును పరిశీలించారు. వంతెనపై చంద్రబాబు నడుస్తుండగానే, ఓ రైలు ఎదురుగా వచ్చింది. దాంతో అందరూ తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఆయనకు కేవలం మూడు అడుగుల సమీపం నుంచి రైలు వెళ్లింది చంద్రబాబు ట్రాక్ కు కొంచెం పక్కగా నిలబడడంతో ప్రమాదం తప్పినట్టుయింది. రైలు తనకు తగలకుండా చంద్రబాబు వంతెనపై ఎంతో జాగ్రత్తగా నిలుచుకున్నారు. చంద్రబాబు సేఫ్ గా ఉండడంతో అధికారులు, పార్టీ నేతలు ఊపిరి పీల్చుకున్నారు.

అమరావతి: భారీ వరదలు తెలుగు రాష్ట్రాలను వణికించిన విషయం తెలిసిందే. దీంతో వరద బాధితులను ఆదుకునేందుకు ప్రభుత్వాలు సహాయ చర్యలు ముమ్మరం చేశాయి. ముఖ్యంగా ఏపీలో సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షించడం, నేరుగా వరద బాధితుల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం ప్రత్యేకంగా నిలిచింది. బాధితులు పస్తులు ఉండకుండా డ్రోన్లను ఉపయోగించి ఆహారాన్ని అందించారు. ఇలా డ్రోన్ సహాయంతో వరద బాధితులకు ఆహారాన్ని అందించిన ఫొటోలను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై జనసేనాని ప్రశంసలు కురిపించారు. ఆపదలో ఉన్నవారికి సహాయం చేసేందుకు వినూత్న మార్గాలను అన్వేషించే చంద్రబాబును తప్పకుండా అభినందించాలని ట్వీట్ చేశారు. మిగతా..2లో

### హైదరాబాద్ లో 200 ఎకరాల్లో
# ఎఐ సిటీ నిర్మాణం..

- ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఎఐ కి మొదటి ప్రాధాన్యత..
- హైదరాబాద్ లో 200 ఎకరాల్లోఎఐ సిటీ నిర్మాణం.. ఇది మా డ్రీమ్ ప్రాజెక్టు..
- రైల్ ఇంజిన్, ఫోటో కెమెరా మొదలు కొని ఇప్పుడు ఎఐ కి వచ్చాం
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అందరికి అవకాశం ఇస్తున్నాం
- ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ పరుగులు పెడుతుంది
- డీప్ ఫేక్ లాంటివి ఎఐ మాయాజాలం




హైదరాబాద్ : ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఎఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో నేడు, సదస్సు జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈ సదస్సును ప్రారంభించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. గ్లోబల్ సమ్మిట్ లో ఎఐ రోడ్ మ్యాప్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ సదస్సులో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఐటీ రంగంలో ప్రపంచంలోని ప్రతి ఒక్కరి దృష్టిని ఆకర్షించేందుకు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్మించనున్న నాలుగో నగరంలో 200 ఎకరాల విస్తీర్ణంలో ప్రతిష్టాత్మకంగా ఏఐ సిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. రైల్ ఇంజిన్, ఫోటో కెమెరా మొదలు కొని ఇప్పుడు ఎఐ కి వచ్చామన్నారు. క్రమంగా టెక్నాలజీ పెరుగుతోందన్నారు. ఎన్నికల ముందు డిక్లరేషన్ లో చెప్పినట్టే ఎఐ కి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ ఇతర పరిజ్ఞానం కి చెందిన వారికి అవకాశాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి అందరికి అవకాశం ఇస్తున్నామని తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణ లేకుండా సమాజంలో ఏ మార్పు జరగదన్నారు. మొదటి రైలు, ఇంజిన్ ఆవిష్కరణ తరువాత ప్రపంచం పూర్తిగా మారిందన్నారు. మిగతా..2లో

### తెలంగాణలో ఐదురోజులు
# భారీ వానలే..!



బంగాళాఖాతంలో అల్పపీడనం..

ఈ నెల 9 వరకు పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు

ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్: తెలంగాణలో రాబోయే ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర - దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని మిగతా..2లో

### రాష్ట్రానికి హోం మంత్రి లేకపోవడం వల్లే
# జైనూర్ లాంటి ఘటనలు

- బాధిత మహిళకు కేవలం లక్ష రూపాయల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గం
- ప్రజాపాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా..? కొణతం దిలీప్ అరెస్టును ఖండించిన కేటీఆర్



హైదరాబాద్ : తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి పూర్తిస్థాయి హోం మంత్రి లేకపోవడం వల్లే శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని, జైనూర్ లాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు జైనూర్ ఘటనపై కేటీఆర్ ట్వీట్ చేశారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఒక ఆదివాసీ మహిళపై జరిగిన అత్యాచారయత్నం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. మిగతా..2లో

### మరి కొంతకాలం
## జైల్లోనే కేజ్రీవాల్..


2వ

బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

సెప్టెంబరు 10న తీర్పు వెలువరించినున్నట్టు వెల్లడించింది

ఢిల్లీ: మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కు ఇంకా ఊరట లభించలేదు. ఈ వ్యవహారానికి సంబంధించిన సీబీఐ కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. మిగతా..2లో

### బెజవాడకు కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్..
# వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన

బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలను పరిశీలన



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ పర్యటిస్తున్నారు.. గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి నారా లోకేష్ స్వాగతం పలికారు.. ఆ తర్వాత ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలను పరిశీలించారు చౌహాన్. అక్కడ నుంచి వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్ లను ఏరియల్ సర్వే ద్వారా కేంద్ర మంత్రి పరిశీలించగా ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని కేంద్ర మంత్రికి వివరించారు మంత్రి నారా లోకేష్. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్ కు చేరుకున్నారు.. ఇక, అక్కడ నుంచి రోడ్డు మార్గంలో వరద కారణంగా దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించనున్నారు.. అనంతరం జక్కంపూడి కాలనీ మిల్క్ ఫ్యాక్టర్టీ ప్రాంతాన్ని ఎన్.డీ.ఆర్.ఎఫ్ బోట్‌లో పరిశీలించనున్నారు.. విజయవాడ కలెక్టరేట్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరుకుని, వరద కారణంగా దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను వీక్షిస్తారు.. ఇక, వరద నష్టంపై సీనియర్ ఐఏఎస్ అధికారులతో కేంద్రమంత్రి చౌహాన్ సమీక్ష నిర్వహించనున్నారు. జరిగిన నష్టాన్ని కేంద్ర మంత్రికి వివరించి, నివేదికలు అందజేయనున్నారు వివిధ శాఖల ఉన్నతాధికారులు.

### ఈ దేశాన్ని ముగ్గురు నలుగురు

## వ్యాపారవేత్తలు నడుపుతున్నారు

ఢిల్లీ: కేంద్ర హెూంమంత్రి అమిత్ షా తనయుడు జై షా కొన్ని రోజుల క్రితం అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ ఏడాది డిసెంబర్ 1న ఆయన ఐసీసీ చైర్మన్ బాధ్యతలు చేపట్టబోతున్నారు. ఈ అంశాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ .. అమిత్ షా కుమారుడు జై షాపై సంచలన ఆరోపణలు చేశారు. జై షా జీవితంలో ఒక్కసారి కూడా క్రికెట్ బ్యాట్ పట్టుకోకపోయినా ఆయన క్రికెట్ లో అత్యున్నత పదవిని అనుభవిస్తున్నాడంటూ విమర్శలు గుప్పించారు. జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అనంత్‌నాగ్ లో నిర్వహించిన ప్రచార సభలో రాహుల్ గాంధీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇందుకు సంబంధించి వీడియోను కాంగ్రెస్ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతాలోనూ పోస్టు చేశారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ‘ఈ దేశాన్ని ముగ్గురు నలుగురు వ్యాపారవేత్తలు నడుపుతున్నారు. అమిత్ షా కుమారుడు జీవితంలో ఒక్కసారి కూడా క్రికెట్ బ్యాట్ పట్టలేదు. కానీ అతడు మాత్రం క్రికెట్ కు ఇన్ చార్జిగా ఉన్నాడు’ అంటూ రాహుల్ దెప్పిపొడిచారు.

## ముఖ్యమంత్రులు రాజులేం కాదు

ఢిల్లీ: రాష్ట్ర అటవీ శాఖ మంత్రి, కీలక అధికారుల అభిప్రాయాలను పట్టించుకోకుండా ఏకపక్ష ధోరణితో రాజాజీ టైగర్ రిజర్వ్ డైరెక్టర్‌గా ఒక ఐఎఫ్ఎస్ అధికారిని నియమించిన ఉత్తరాఖండ్ సీఎం పుష్కర్ సింగ్ ధామీని సుప్రీంకోర్టు గట్టిగా మందలించింది. ప్రభుత్వాధినేతలైన ముఖ్యమంత్రులు తమనుతాము పూర్వకాలంలో రాజులు మాదిరిగా భావించుకోవద్దని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మనం భూస్వామ్య యుగంలో లేమని, ముఖ్యమంత్రి అయినంత మాత్రనా ఏమైనా చేయగలరా? అని న్యాయమూర్తులు బీఆర్ గవాయ్, పీకే మిశ్రా, కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ప్రశ్నించింది. మన దేశంలో జన విశ్వాస సిద్ధాంతం లాంటిది ఉందని, కార్యనిర్వాహక అధిపతులుగా ఉన్న సీఎం పాత రోజుల్లో రాజుల మాదిరిగా వ్యవహరించకూడదని పేర్కొంది. బాధ్యతలు అప్పగించిన ఐఎఫ్ఎస్ అధికారిపై శాఖాపరమైన విచారణ పెండింగ్‌లో ఉందని, అలాంటి అధికారిపై ముఖ్యమంత్రికి ప్రత్యేక ప్రేమ ఎందుకని బెంచ్ ప్రశ్నించింది. డెస్క్ ఆఫీసర్, డిప్యూటీ సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, మంత్రి ఇంతమంది అభిప్రాయాలతో ముఖ్యమంత్రి విభేదిస్తున్నారంటే కారణం ఉండే ఉంటుందని, ఆయన మనసులో వేరే దరఖాస్తు ఉండొచ్చని, అందుకే ఆయన విభేదిస్తున్నారేమోనని కోర్టు వ్యాఖ్యానించింది. కాగా సెప్టెంబర్ 3న సదరు అధికారి నియామక ఉత్తర్వులను ఉపసంహరించుకున్నట్టు ధర్మాసనానికి ఉత్తరాఖండ్ ప్రభుత్వం తెలిపింది. కాగా సీఎం పుష్కర్ ధామీ నియమించిన సీనియర్ ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ అధికారి రాహుల్‌పై క్రమశిక్షణా చర్యలు ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్నాయి. ఆయనను రాజాజీ టైగర్ రిజర్వ్ అధికారిగా నియమించకూడదని నోట్‌లో పేర్కొన్నప్పటికీ ముఖ్యమంత్రి లెక్కచేయలేదు. దీంతో ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ కోర్టులో పిటిషన్ దాఖలైంది.

### తెలంగాణలో ఐదురోజులు

## భారీ వానలే..!

హైదరాబాద్: తెలంగాణలో రాబోయే ఐదురోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర – దక్షిణ ఒడిశా తీర ప్రాంతాల్లో అల్పపీడనం ఏర్పడిందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. దానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఉందని.. ఎత్తుకు వెళ్లే కొలది నైరుతిదిశగా వంగి ఉందని.. రాబోయే రెండురోజుల్లో ఉత్తర దిశగా వైపు కదులుతుందని తెలిపింది. ఇక రుతుపవన ద్రోణి సూరత్‌గఢ్, రోహ్‌తక్, ఒర్రై, మండ్లా మీదుగా వాయువ్య బంగాళాఖాతం, ఉత్తరాంధ్ర–దక్షిణ ఒడిశా తీరంలోని అల్పపీడన కేంద్రం నుంచి ప్రయాణిస్తూ ఆగ్నేయ దిశగా తూర్పు మధ్య బంగాళాఖాతం వరకు విస్తరించి ఉందని తెలిపింది. తెలంగాణలో గురువారం నుంచి ఈ నెల 9 వరకు భారీ వర్షాలు కొనసాగుతాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆసిఫాబాద్, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. ఆసిఫాబాద్, నిర్మల్,నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, భువనగిరి, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఈ నెల 9 వరకు పలు జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయని హెచ్చరించింది.

### పింఛన్ల పంపిణీలో కీలక మార్పు దిశగా

## ఏపీ సర్కార్ అడుగులు

అమరావతి: పింఛన్ల పంపిణీలో కీలక మార్పు దిశగా ఏపీలోని కూటమి సర్కార్ అడుగులేస్తోంది. ఈ మేరకు తాజాగా ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గత కొంతకాలంగా సామాజిక పింఛన్ల పంపిణీలో జరుగుతున్న అవకతవకలకు ఆస్కారం లేకుండా సరికొత్త పద్ధతితో ముందుకు వస్తోంది. దీనిలో భాగంగా ప్రభుత్వం అత్యాధునిక ఎల్ ఆర్‌డీ (రిజిస్టర్డ్) ఫింగర్‌ప్రింట్ స్కానర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించింది. దీనికోసం రూ. 53కోట్లను గ్రామ, వార్డు సచివాలయ శాఖకు కేటాయించింది. దీంతో ఏపీ సర్వీసెస్ టెక్నాలజీ ద్వారా డివైజ్‌ల కొనుగోలుకు రాష్ట్ర సచివాలయాల శాఖ టెండర్లు ఆహ్వానించింది. అక్టోబర్ నుంచి 1.34లక్షల కొత్త స్కానర్లతో పింఛన్ల పంపిణీ జరగనుంది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఎల్ఓ ఆర్‌డీ స్కానర్లలో సెక్యూరిటీ పరంగా లోపాలు ఉన్నట్లు తెలుస్తోంది. దాంతో నకిలీ వేలి ముద్రలను ఉపయోగించి పింఛన్లు స్వాహా చేస్తున్నారనే ఫిర్యాదులు ఉన్నాయి. ఇలాంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకే కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఇక పింఛన్ల బదిలీ కోసం ప్రభుత్వం సంబంధిత వెబ్‌సైట్‌లో ప్రత్యేక ఆప్షన్‌ను తీసుకొచ్చింది. రాష్ట్రంలోని ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి పింఛన్ బదిలీ కోసం దఖాస్తుదారులు గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లాల్సి ఉంటుంది. అక్కడ పింఛన్ ఐడీ, ఏ ప్రాంతానికి బదిలీ చేయాలనుకుంటున్నారో ఆ జిల్లా, మండలం, సచివాలయం వివరాలు, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీ ఇవ్వాలి. ఇలా చేయడం ద్వారా స్వగ్రామాలకు రాలేనివారు తాము ఉంటున్న ప్రాంతాల్లోనే పింఛన్ తీసుకునే వెసులుబాటు ఉంటుంది.

### రాష్ట్రానికి హెూం మంత్రి లేకపోవడం వల్లే

## జైనూర్ లాంటి ఘటనలు

మొదటి పేజి తరువాయి



అక్కడ జరిగిన హింసాత్మక చర్యల్లో అనేక ఆస్తుల విధ్వంసం జరగడం దురదృష్టకరం. బాధిత మహిళకు కేవలం లక్ష రూపాయల పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గం. ఉద్రిక్తతలు పెచ్చరిల్లుతున్నాయని ముందస్తు సమాచారం ఉన్నా వాటిని నివారించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందింది అని కేటీఆర్ మండిపడ్డారు. జైనూర్‌లో తక్షణమే శాంతి నెలకొనేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. బాధిత మహిళకు మెరుగైన వైద్యం అందించి, నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూడాలి. అల్లర్లలో ఇళ్లు, షాపులు కోల్పోయినవారికి సాయంగా నిలవాలి. పూర్తి స్థాయి హెూం మంత్రి లేకుండానే తొమ్మిది నెలలుగా రాష్ట్రాన్ని నడపడం వల్లనే తరచూ ఇటువంటి శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

### ప్రజాపాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా..?

### కొణతం దిలీప్ అరెస్ట్‌ను ఖండించిన కేటీఆర్

తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ కొణతం దిలీప్ అక్రమ అరెస్ట్‌ను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటే ప్రశ్నించే వాళ్ల గొంతు నొక్కడమేనా..? అని కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్, తెలంగాణవాది కొణతం దిలీప్‌ను పోలీసులు అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. కొంతకాలంగా ప్రభుత్వ అసమర్థ చేతగాని తనాన్ని దిలీప్ ప్రశ్నించటాన్ని రేవంత్ సర్కార్ తట్టుకోలేకపోతోంది. కొన్ని రోజుల క్రితం కూడా తప్పుడు కేసులో ఇబ్బంది పెట్టాలని ప్రయత్నిస్తే హైకోర్టు చీవాట్లు పెట్టిన బుద్ధి రాలేదు. ఎలాగైనా దిలీప్ గొంతునొక్కాలన్న ఉద్దేశంతో మరోసారి అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. కనీస సమాచారం కూడా ఇవ్వకుండా ఏ కేసులో అదుపులోకి తీసుకుంటున్నారో కూడా చెప్పకుండా అరెస్ట్ చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. అక్రమ అరెస్ట్‌లు, నిర్బంధాలతో పాలన కొనసాగించవచ్చునుకుంటే అది మీ భ్రమే. ఎన్ని కేసులు పెట్టినా, ఎన్ని అక్రమ నిర్బందాలు చేసిన ప్రభుత్వాన్ని ప్రశ్నించే వాళ్లు మరింత మంది పుట్టుకొస్తారు. అక్రమంగా అదుపులోకి తీసుకున్న దిలీప్‌ను తక్షణమే విడుదల చేయాలి. 9 నెలలుగా తెలంగాణలో వాక్ స్వాతంత్రం లేదు. నిరంకుశ పాలన సాగుతోందని కేటీఆర్ ధ్వజమెత్తారు.

# హైదరాబాద్ లో 200 ఎకరాల్లో ఎఐ సిటీ నిర్మాణం..

మొదటి పేజి తరువాయి

విమానం ఆవిష్కరణతో ప్రపంచ స్వరూపమే మారిపోయిందన్నారు. ఇదే క్రమంలో కరెంటు, బల్బు, టీవీ, కెమెరా, కంప్యూటర్ – ఇవన్నీ ప్రపంచ గతిని మార్చడంలో కీలక పాత్ర పోషించాయన్నారు. టెలివిజన్, కంప్యూటర్లు, ఇంటర్నెట్, మొబైల్ ఫోన్ చూడటం మన తరం చేసుకున్న అదృష్టం అన్నారు. ఇవాళ ప్రపంచ సాంకేతికరంగంలో వచ్చిన అత్యుత్తమ ఆవిష్కరణ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్నారు. కొత్త టెక్నాలజీ వచ్చినప్పుడల్లా కొంత భయం నెలకొంటుందని తెలిపారు. అది మన జీవితాన్ని ఎలా మెరుగుపరుస్తుంది.. అదే సమయంలో ఉద్యోగాలు పోతాయా భయం ఉండటం సహజం అన్నారు. దేశ చరిత్రను పరిశీలిస్తే.. గతంలో వచ్చిన పారిశ్రామిక విప్లవాన్ని సరిగ్గా అనుసరించలేకపోయామని తెలిపారు. భారతదేశ భవిష్యత్తు గురించి మనం ఆలోచిస్తే.. హైదరాబాద్ సిటీలా మరీ సిటీ పరిశ్రమల ఏర్పాటుకు సంపూర్ణంగా సిద్ధంగా లేదు. ఇందుకు సంబంధించిన సవాళ్ళను స్వీకరించడమే కాదు భవిష్యత్తును సృష్టిస్తామన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై మా చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటికే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం చాలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఈ రంగంలో మన భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలనుకుంటున్నామన్నారు. తెలంగాణ ఎఐ మిషన్, లేదా NASS-COM భాగస్వామ్యంతో T-AIM తెలంగాణలో ఎఐ ఫ్రేమ్‌వర్క్‌ను అమలు చేయడంలో మాకు సహకరిస్తాయన్నారు. ఇండస్ట్రీ నిపుణులతో కలిసి ఆవిష్కరణలను ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందన్నారు. హైదరాబాద్ ను ఎఐ హబ్ గా తీర్చిదిద్దబోతున్నామనేందుకు ఈ సదస్సు నిదర్శనం అన్నారు. సిటీ ఆఫ్ ది ఫ్యూచర్‌కి మీ అందరికి స్వాగతం అన్నారు. మనమందరం కలిసి ఫ్యూచర్ సిటీని ఒక గొప్ప ఎఐ హబ్ గా తీర్చిదిద్దే సంకల్పంతో మీరంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



### హైదరాబాద్ లో 200 ఎకరాల్లోఎఐ సిటీ నిర్మాణం.. ఇది మా డ్రీమ్ ప్రాజెక్టు..

ట్రిలియన్ డాలర్ ఎకానమీగా తెలంగాణ పరుగులు పెడుతుందని ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు అన్నారు. మానవ జీవన విధానం కొత్త దిశగా మార్చనున్న ఎఐ అని తెలిపారు. ఐటీ ఉత్పత్తుల్లో తెలంగాణ చాలా వేగం గా ముందుకు వెళుతుందన్నారు. ఇప్పటికే ఎఐ ప్రభావం ఏంటో మనం అంతా చూస్తున్నామని తెలిపారు. తెలంగాణ లో ఎఐ రీసెర్చ్ కోసం పెద్ద పెద్ద యూనివర్సిటీలు, విద్య సంస్థల కోసం ఒప్పందాలు చేసుకుంటున్నామన్నారు. డీప్ ఫేక్ లాంటివి ఎఐ మాయాజాలం. ఎఐ ను ఎథికల్ బెనిఫిట్ కోసం వినియోగించాలన్నారు. హైదరాబాద్ కి దగ్గరలో 200 ఎకరాల్లో ఎఐ సిటీ నిర్మించ బోతున్నం.. ఇది మా డ్రీమ్ ప్రాజెక్టు అన్నారు. ట్రిలియన్ డాలర్ ఎకానమీ గా తెలంగాణ పరుగులు పెడుతుందన్నారు. ఎఐ గ్రోత్ లో ఇది కేవలం ఆరంభం మాత్రమే. ఎఐ సిటీ నీ ఫ్యూచర్ లో మరింత గా విస్తరిస్తామని తెలిపారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్‌లో రెండురోజులు (05,06 తేదీల్లో) ఈ సదస్సు జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈ సదస్సును ప్రారంభించిన విషయం తెలిసిందే. అయితే.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందరికీ అందుబాటులోకి రావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ సదస్సును నిర్వహిస్తోంది. ఇక గ్లోబల్ సమ్మిట్ లో ఎఐ రోడ్ మ్యాప్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఎఐ రోడ్ మ్యాప్ లో 25 కార్యక్రమాలను ప్రభుత్వం పొందుపరిచింది. ప్రపంచం నలుమూలల నుండి 2,000 మంది వ్యక్తులు, కృత్రిమ మేధస్సు రంగంలో ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ తరహా ఎఐ సదస్సు దేశంలోనే తొలిసారిగా హైదరాబాద్‌లో జరుగుతోంది. సమాజంపై ఎఐ ప్రభావాన్ని నియంత్రించడం, సవాళ్లను సదస్సులో చర్చించనున్నారు. ఇవాళ, రేపు రెండు రోజులపాటు ఎఐ గ్లోబల్ సమ్మిట్ కొనసాగనుంది.

# మీ పాలనా దక్షత స్ఫూర్తిదాయకం

“డ్రోన్ల ద్వారా వరద బాధితుల బాధలను ఎలా తగ్గించవచ్చో ఈ ఫొటోలను చూస్తుంటే మనకు అర్థమవుతోంది. ఆపదలో ఉన్నవారికి సహాయం చేసేందుకు వినూత్న మార్గాలను అన్వేషించే ముఖ్యమంత్రి చంద్రబాబును మనం తప్పకుండా అభినందించాలి. మీ నుంచి చాలా నేర్చుకోవాలి సర్. ఏపీలో మీ నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వం అందరికీ స్ఫూర్తినిస్తుంది” అని పవన్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.





**మీ మాటలతో మరింత ఉత్తేజాన్ని కలిగించారు: చంద్రబాబుకు థ్యాంక్స్ చెప్పిన పవన్ కల్యాణ్**

వరద బాధితుల పట్ల డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దాతృత్వాన్ని సీఎం చంద్రబాబు కొనియాడిన సంగతి తెలిసిందే. పవన్ కల్యాణ్ భారీ మొత్తంలో విరాళం ఇవ్వడాన్ని చంద్రబాబు అభినందించారు. దీనిపై పవన్ స్పందించారు. మీ మాటలతో మరింత ఉత్తేజాన్ని కలిగించారు అంటూ సీఎం చంద్రబాబుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. “అధికార సంక్షోభం, వ్యవస్థల నిర్వీర్యం, వనరుల దోపిడీ అనేవి గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా వచ్చాయి. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో మరోవైపు ప్రకృతి వైపరీత్యం వచ్చి పడింది. వీటి నడుమ మీ పాలనా దక్షత, విధి నిర్వహణలో మీరు (చంద్రబాబు) కష్టపడే విధానం స్ఫూర్తిదాయకం, అభినందనీయం. ఇటువంటి కష్ట సమయంలో మన ప్రజలను ఆదుకోవడం మన ప్రభుత్వంతో పాటు వ్యక్తిగత స్థాయిలో నా కనీస బాధ్యతగా భావిస్తున్నాను. సహాయ కార్యక్రమాల్లో పంచాయతీరాజ్, ఆర్ డబ్ల్యూఎస్ శాఖ యుద్ధప్రాతిదికన పాల్గొంటున్నాయి. త్వరలోనే మనం ఈ సంక్షోభం నుంచి బయటపడతామని ఆశిస్తున్నాను” అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు. వరద బాధిత ప్రాంతాల్లో చంద్రబాబు పర్యటన తాలూకు ఫొటోలను కూడా పవన్ పంచుకున్నారు.

### భూమికి తిరిగి వచ్చేందుకు

## సిద్ధమైన బోయింగ్ స్టార్‌లైనర్..

### స్పేస్‌క్రాఫ్ట్‌లో సునీతా విలియమ్స్ వస్తున్నారా..?

ఢిల్లీ: ఆస్ట్రోనాట్ బారీ విల్మోర్‌తో కలిసి భారత సంతతికి చెందిన వ్యోమగామి సునీతా విలియమ్స్ జూన్ 5న ఇంటర్నేషన్ స్పేస్‌స్టేషన్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఇద్దరు బోయింగ్‌కు చెందిన స్టార్‌లైన్ స్పేస్‌క్రాఫ్ట్‌లో అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్నారు. వారం రోజుల్లో అంతరిక్ష యాత్ర పూర్తి చేసుకొని తిరిగి భూమి రావాల్సి ఉండగా.. సాంకేతిక కారణాలతో ఆలస్యమైన విషయం తెలిసిందే. తాజాగా బోయింగ్ స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్ భూమిపైకి చేరుకునేందుకు సిద్ధమైంది. స్టార్‌లైనర్ శుక్రవారం భూమిపైకి తిరిగి చేరుకోనున్నది. అయితే, ఇద్దరు ఆస్ట్రోనాట్స్ లేకుండానే స్టార్‌లైనర్ భూమిపైకి చేరుకోనున్నది. వ్యోమగాముల భద్రతను దృష్టిలో పెట్టుకొని కేవలం స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్‌ను మాత్రమే భూమిపైకి తీసుకువచ్చేందుకు నాసా ఏర్పాట్లు చేసింది. వ్యోమగాములు ఇద్దరు 2025 ఫిబ్రవరిలో భూమికి తీసుకురావాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో కేవలం స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్ మాత్రమే భూమికిపైకి చేరుకోనున్నది. వ్యోమగాముల భద్రత తమకు అత్యంత కీలకమని నాసా పేర్కొంటున్నది. వ్యోమగాములను తిరిగి తీసుకురావడానికి తమ అంతరిక్ష నౌక స్టార్‌లైనర్ పూర్తిగా సురక్షితం అని బోయింగ్ పేర్కొంది. అయితే, ఛాలెంజర్, కొలంబియా స్పేస్ షటిల్ ప్రమాదాల తర్వాత నేపథ్యంలో నాసా ఎలాంటి రిస్క్ తీసుకునేందుకు సాహసించడం లేదు. స్టార్‌లైనర్ స్పేస్ క్యాప్సుల్ అత్యాధునికమైందని, దాని రూపకల్పనలో వ్యోమగాముల సహకారం తీసుకున్నామని నిపుణులు చెబుతున్నారు. సునీతా విలియమ్స్ స్వయంగా దాని నిర్మాణం, రూపకల్పనలో తన సలహాలను అందించారు. స్టార్‌లైనర్ భూమి దిగువ కక్ష్యకు వ్యోమగాములను పంపడానికి రూపొందించింది. 2014లో నాసా బోయింగ్‌కు అంతరిక్ష నౌకల తయారీ కాంట్రాక్టును ఇవ్వడం గమనార్హం. ఇందులో భాగంగా కంపెనీకి 4.2 బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం అందించారు. అలాగే మస్క్ కంపెనీ స్పేస్‌ఎక్స్‌కు అంతరిక్ష నౌకను నిర్మించడానికి 2.6 బిలియన్ డాలర్ల ఆర్థిక సహాయం కూడా అందించింది. మస్క్ కంపెనీకి చెందిన ఇంటర్‌నేషనల్ స్పేస్‌క్రూ డ్రాగన్ 2020 సంవత్సరంలోనే దాని విజయవంతమైన విజయవంతంగా పరీక్షించింది. బోయింగ్ తన మొదటి స్పేస్ క్రాఫ్ట్‌లో నింగిలోకి పంపేందుకు చాలా సమయమే తీసుకున్నది.

### మరి కొంతకాలం

## జైల్లోనే కేజ్రీవాల్..

దీనిపై గురువారం ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం.. సెప్టెంబరు 10న తీర్పు వెలువరించినున్నట్టు వెల్లడించింది. దీంతో ఢిల్లీ సీఎం మరికొన్ని రోజులు జైల్లోనే ఉండనున్నారు. మద్యం విధానానికి సంబంధించిన సీబీఐ కేసులో తన అరెస్టును సవాల్ చేయడంతో పాటు.. బెయిల్ కోసం అభ్యర్థిస్తూ కేజ్రీవాల్ రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. విచారణ సందర్భంగా ఆయన తరఫు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వి వాదిస్తూ.. సీబీఐ తీరుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ”మద్యం విధానంపై కేసు నమోదు చేసిన తర్వాత రెండేళ్ల వరకు సీఎంను అరెస్టు చేయలేదు. ఎప్పుడైతే ఈడీ కేసులో బెయిల్ వచ్చిందో.. వెంటనే సీబీఐ ‘ఇన్స్యూరెన్స్’ అరెస్టుకు పాల్పడింది. అరెస్టుకు ముందు ఎలాంటి నోటీసులు కూడా పంపించలేదు” అని కోర్టుకు వివరించారు. ఈ వాదనల అనంతరం సీబీఐ తీరుపై ధర్మాసనం ఒకింత అసహనం వ్యక్తం చేసింది. కస్టడీలో ఉన్న వ్యక్తిని అరెస్టు చేయాలంటే కోర్టు అనుమతి తీసుకోవాలని, ఆ నిబంధన ఎందుకు పాటించలేదని ప్రశ్నించింది. మరోవైపు, కేజ్రీవాల్ బెయిల్ అభ్యర్థనను సీబీఐ వ్యతిరేకించింది. ఈ కేసులో బెయిల్ కోసం ఆయన సెషన్స్ కోర్టుకు వెళ్లకుండా నేరుగా హైకోర్టుకు వెళ్లారని సుప్రీం దృష్టికి తీసుకొచ్చింది. ఇరు పక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఈ ఏడాది మార్చి 21న ఈడీ అధికారులు కేజ్రీవాల్‌ను అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. అనంతరం లోక్‌సభ ఎన్నికల ప్రచారం నిమిత్తం సుప్రీంకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయగా.. జైలు నుంచి విడుదలయ్యారు. ఆ గడువు ముగియడంతో జూన్ 2న తిరిగి లొంగిపోయారు. కాగా.. ఈ కేసులో జూన్ 20న రౌస్ అవెన్యూ కోర్టు ఢిల్లీ సీఎంకు సాధారణ బెయిల్ మంజూరు చేసింది. కానీ, దీనిపై ఈడీ అభ్యంతరం వ్యక్తం చేయడంతో మరుసటి రోజే ఢిల్లీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వులను తాత్కాలికంగా నిలిపివేసింది. అనంతరం జూన్ 25న బెయిల్‌పై స్టే విధిస్తూ ఉన్నత న్యాయస్థానం ఆదేశాలిచ్చింది. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో జులైలో ఆయనకు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. అయితే, అంతకుముందే ఆయన సీబీఐ కేసులోనూ కేజ్రీవాల్ అరెస్టయ్యారు. జూన్ 27 నుంచి సీబీఐ జ్యుడీషియల్ కస్టడీలో భాగంగా తిహాడ్ జైల్లో ఉన్నారు.


### గురువులకు మద్దతుగా పిడికిలెత్తిన

## గురుకుల విద్యార్థులు.. హరీశ్‌రావు ట్వీట్




హైదరాబాద్ : రాష్ట్ర వ్యాప్తంగా గురుకులాల్లో పని చేస్తున్న పార్ట్‌టైమ్ టీచర్లను విధుల నుంచి తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఈ అంశంపై మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు సీరియస్‌గా స్పందించారు. ఇక గౌలిదొడ్డి గురుకుల పాఠశాలలో తొలగించిన ఫ్యాకల్టీని మళ్లీ విధుల్లోకి తీసుకోవాలని విద్యార్థులు పిడికిలి బిగించడం అభినందనీయం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం రోజున తమ గురువులను సన్మానించుకునే సంబరాల్లో మునిగి తేలాల్సిన విద్యార్థులను రేవంత్ ప్రభుత్వం చదువులు మానేసి ధర్నాలకు దిగేలా చేయడం దురదృష్టకరం అని హరీశ్‌రావు అన్నారు. తమ గురువులకు మద్దతుగా గురుకుల విద్యార్థులు పిడికిలి బిగించడం అభినందనీయమన్నారు. ఐఐటి, ఎన్ఐటి, నీట్ వంటి జాతీయస్థాయి పరీక్షల్లో విద్యార్థులు ర్యాంకులు సాధించేలా వెన్నంటి నిలిచిన గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ ఉపాధ్యాయులను నిర్దాక్షిణ్యంగా తొలగించడం దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. విద్యా సంవత్సరం మధ్యలో 6200 మంది గురుకుల ఉపాధ్యాయులను తొలగించిన మీ నిర్ణయం వల్ల ఈరోజు వేలమంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం భేషజాలకు పోకుండా ఉద్యోగాల నుంచి తీసేసిన గురుకుల టీచర్లను తక్షణమే విధుల్లోకి తీసుకుని విద్యార్థుల భవిష్యత్ కాపాడాలి. తమ పిల్లల భవిష్యత్తు గురించి కలలుగన్న తల్లిదండ్రులకు ఏమని సమాధానం చెబుతారు రేవంత్ రెడ్డి? అని హరీశ్‌రావు నిలదీశారు.

## కొల్లేరుకు బుడమేరు ముంపు గండం..



అమరావతి: బుడమేరు కాలువకు గండ్లు పడడంతో.. విజయవాడలోని కొన్ని ప్రాంతాల్లు అతలాకుతలం అయ్యాయి.. అయితే, ఇప్పుడు కొల్లేరు చేపల చెరువులకు బుడమేరు ముంపు గండం పొంచిఉంది. బుడమేరుకు వరద పెరగటంతో వేల ఎకరాల్లో ఉన్న చెరువులకు ముంపు వాటిల్లే అవకాశం ఉంది అంటున్నారు.. ఇవాళ సాయంత్రానికి బుడమేరు వరద మరింత పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.. మరో రెండు అడుగులు వరద పెరిగితే 10 వేల ఎకరాల్లో చెరువులు నీట మునుగుతాయనే భయంతో వ్యాపారుల ఆందోళన నెలకొంది.. ఇప్పటికే పెనుమాక లంక, నందిగామ లంక, ఇండ్లు పాడు లంక, మనుగులూరు లంకకి రవాణా సంబంధాలు తెగిపోయాయి.. వరద ముంపు భయంతో చెరువుల చుట్టూ వలలు కట్టేందుకు నిర్వాహకులు సిద్ధం అవుతున్నారు.. ఇక, కొల్లేరులో నీటి మట్టం పెరుగుతోంది. కొల్లేరు సరస్సు అంతర్భాగంలో మూడు టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యం ఉండగా.. తమ్మిలేరు, రామిలేరు, బుడమేరు వాగులతోపాటు కృష్ణ కాలువల్లో భారీ వరద కొల్లేరుకు చేరుతోంది. ఈ నీరంతా నేరుగా ఉప్పుటేరులో కలుస్తుంది. భారీ వరదలతో లంక గ్రామాల చుట్టూ ఇప్పటికే పూర్తిగా నీరు చేరింది. కొన్ని లంకలకు రాకపోకలు నిలిచిపోయాయి. మరికొన్నింటికి ప్రమాదం పొంచి ఉంది. పూర్తిగా ఆక్వా రైతులు నష్టపోయారని రైతులు ఆందోళన చెందుతున్నారు.. బుడమేరు, రామిలేరు ఉధృతి తో ఎగువ ప్రాంతాల నుంచి కొల్లేరుకు భారీగా వరద నీరు చేరుతోంది. కొల్లేరు సరస్సులోకి బుడమేరు, తమ్మిలేరు, రామిలేరు చంద్రయ్య కాలువ, పెదపాడు, వట్లూరు, మొండికోడు, పందికోడు, సోర్లాజ్, కైకలూరు స్వాంపు, మాదేపల్లి, రాళ్ళకోడు, దోసపాడు, మోటూరు, పోతునూరు వంటి చానల్స్ నుంచి నీరు చేరుతోంది. మండవల్లి మండలం, పెద్ద యడ్లగాడి –పెనుమాకలంక ఏలూరు రూరల్ మండలం, గుడివాక లంక, ప్రతి కోళ్ల లంక , గ్రామాలకు వెళ్లే రోడ్డులో బుడమేరు నీరు అధికంగా రావడంతో నీట మునిగింది. ఇప్పటికే 3 మీటర్లకు నీటి మట్టం పెరిగింది. మరో అర మీటరు పెరిగితే కొల్లేరు అసాంతం మునిగిపోతుందనే ఆందోళన వ్యక్తం అవుతోంది. మూడు రోజులుగా రాకపోకలు నిలిచిపోయాయి. కైకలూరు –ఏలూరు రహదారిలో రోడ్లపైకి వరద నీరు చేరుతోంది. రానున్న రెండు రోజుల్లో కొల్లేరు పరీవాహక ప్రాంతాలకు భారీ ముంపు పొంచి ఉందని కొల్లేరు ప్రజలు ఆందోళన చెందుతున్నారు..

# సీఎం చంద్రబాబు చొరవతోనే వేగంగా కేంద్రం సాయం: ప్రత్తిపాటి

## వాడవాడలా చవితి సందడి



రెంటచింతల, (శుభోదయం న్యూస్): వినాయక చవితి పండుగ వచ్చిందంటే చాలు ఊరు వాడ అంతా సందడి. బొజ్జ గణపయ్య వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మండలంలోని పలు గ్రామాల్లో ఉత్సవ కమిటీలు మండపాల ఏర్పాట్లలో నిమగ్నమయ్యాయి.వినాయక చవితికి మండల కేంద్రమైన రెంటచింతల ముస్తాబైంది. వీధి వీధిలో గణపయ్యలను కొలువుదీర్చడానికి మండపాలు ఏర్పాటు చేశారు. ఇప్పటికే సిద్ధం చేసి ఉంచారు. మండపాల వద్ద వీధుల్లో విద్యుత్ దీపాలతో అలంకరణలు చేశారు. స్థానిక కన్యకా పరమేశ్వరి ఆలయంలో పరమేశ్వరి యువ గణేష్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత 21 సంవత్సరాలుగా వరసిద్ధి వినాయక చతుర్థి వేడుకలను నిర్వహిస్తున్నారు. ఈసారి నిర్వహించే 22వ వార్షికోత్సవంలో భాగంగా అమ్మవారి ఆలయంలో 7వ తేదీ శనివారం నుంచి 10వ తేదీ మంగళవారం వరకు ప్రత్యేక పూజలు జరుపనున్నారు. ఆయా రోజుల్లో స్వామివారికి ఉదయం సుప్రభాత సేవ, మంగళ హారతి, పంచామృతాభిషేకాలు తదితర పూజ కార్యక్రమాలతో పాటు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించనున్నట్లు, నిమజ్జన కార్యక్రమం సత్రశాల క్షేత్రంలోని పవిత్ర కృష్ణా నదిలో జరుపుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దాం.. ఆదర్శంగా నిలుద్దాం



రెంటచింతల, (శుభోదయం న్యూస్): పర్యావరణ పరిరక్షణ కోసం వినాయక చవితి రోజు మట్టి ప్రతిమలను ప్రతిష్టించాలన్న లక్ష్యంతో రెంటచింతలకు చెందిన ఫ్రెండ్స్ ఇన్ నీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకుడు పేరం చెన్నారెడ్డి ఏటా మట్టితో తయారుచేసిన వినాయక ప్రతిమలను ఉచితంగా పంపిణీకి శ్రీకారం చుట్టారు. ఈ ఏడాది 1000 పైగా మట్టి విగ్రహాలను స్థానిక టీడీపీ నేతల ద్వారా భక్తులకు శుక్రవారం అందజేశారు. ప్రతిమల పంపిణీ అనంతరం టీడీపీ నేతలు మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వంటి రసాయన రంగులు గల విగ్రహాలు చెరువులు, కాలువలు, నదుల్లో నిమజ్జనం చేస్తే నీరు కలుషితమై జీవరాశులకు, పశుపక్షాదులకు ప్రమాదం వాటిల్లుతుందన్నారు. వీటిని పరిరక్షించాలని కోరుతూ స్థానిక ఫ్రెండ్స్ ఇన్ నీడ్ స్వచ్ఛంద సంస్థ గత ఆరు సంవత్సరాలుగా ఉచితంగా ప్రజలకు మట్టి గణపతి ప్రతిమలను అందించి చైతన్యపరుస్తూ పవిత్రమైన పండుగ విశిష్టత చాటడం హర్షదాయకమన్నారు. అనంతరం స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుడు చెన్నారెడ్డి మాట్లాడుతూ పర్యావరణ హితం కోసం సమాజానికి తమ వంతు చేయూత అందిస్తున్నామన్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం అందరి బాధ్యత అని కార్యక్రమంలో పాల్గొన్న నేతలకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో చపారపు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, మూలి రాజారెడ్డి, బోడపాటి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రజిఉల్లా ఖాన్ కు భారత సేవా రత్న అవార్డు



కదిరి, (శుభోదయం న్యూస్ ): శ్రీ సత్యసాయి జిల్లా కదిరి పట్టణానికి చెందిన అల్ షిఫా- న్యూరో థెరపి అక్యుపంచర్ ఎండీ,సీనియర్ అడ్వాన్స్ న్యూరో థెరపి హెల్త్ కన్సల్టెంట్ పాముదుర్తి రజిఉల్లా ఖాన్ భారత సేవా రత్న అవార్డు కు ఎన్నికైనట్లు ప్రకటన ద్వారా తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బెంగళూరులోని సోమలరాజుఫౌండేషన్ 12 వ వార్షికోత్సవం సందర్భంగా, 2024 సెప్టెంబర్ 14 న,శనివారం ఉదయం 9:30 గంటలకు బెంగళూరు,జక్కూరులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సముదాయ భవనంలో జాతీయ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో సామాజిక సేవలోవిశేషమైన కృషి చేసిన స్వచ్ఛంద సేవకులకు, సమాజానికి ఎంతో సేవ చేసిన వారిని గుర్తించి వారికి భారత్ సేవా రత్న అవార్డు,డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ అవార్డు,సర్ ఎం.విశ్వేశ్వరయ్య నేషనల్ అవార్డు,సర్వేపల్లి రాధాకృష్ణన్ నేషనల్ అవార్డు,జ్యోతి రావ్ పూలే నేషనల్ అవార్డు,డాక్టర్ ఏ.పి.జె.అబ్దుల్ కలాం నేషనల్ అవార్డు,మదర్ తెరిస్సా నేషనల్.అవార్డు ల పేరుతో జాతీయ అవార్డులు సెప్టెంబర్ 14 వ తేదీన బెంగళూరులోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సముదాయ భవనంలో ఎన్నికైన సభ్యులకు ప్రధానం చేస్తారు.ఈ కార్యక్రమంలో పాముదుర్తి రజిఉల్లా ఖాన్ కు అవార్డు ప్రధానం చేస్తున్నామని సోమలరాజు ఫౌండేషన్ అధ్యక్షులు ఎస్.శివ రాజు, సభ్యులు బి.శ్రీధర్ ప్రకటించారు. భారత సేవా రత్న అవార్డు" కు వారు ఎన్నికైన సంధర్భంగా పలువురు ఆయనకు అభినందనలు తెలియజేస్తూన్నారు.నేను చేసిన సేవలను గుర్తించి నాకు భారత సేవా రత్న అవార్డు కు ఎన్నిక చేసిన సోమలరాజు ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు :

# ఎస్.ఐ.కే.ఎం.లింగన్న



నల్లచెరువు (శుభోదయం న్యూస్): మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి జరుపుకోవాలని మండల ఎస్సై కేయం లింగన్న కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.శనివారం జరుపుకోనున్న వినాయక చవితితో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.విగ్నేశ్వరుడి ఆశీస్సులతో మండలంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని ఆశించారు.వినాయక చవితి వేడుకలు గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా ఆనందంగా నిర్వహించుకోవాలని కోరారు.పర్యావరణాన్ని కాపాడేందుకు మట్టితో తయారు చేసిన గణపతినీ ప్రతి ఒక్కరూ పూజించాలని విజ్ఞప్తి చేశారు. నిమజ్జనం సమయాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని కోరారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు



నల్లచెరువు, (శుభోదయం న్యూస్): మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి జరుపుకోవాలని మండల ఏం.పి.డి.ఒ శకుంతల కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.శనివారం జరుపుకోనున్న వినాయక చవితితో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.విగ్నేశ్వరుడి ఆశీస్సులతో మండలంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని ఆశించారు.వినాయక చవితి వేడుకలు గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా ఆనందంగా నిర్వహించుకోవాలని కోరారు.

### సీఎం ఆదేశాల మేరకు ఆఖరి బాధితుడికి కూడా సహాయం చేరేలా చూస్తున్నాం: ప్రత్తిపాటి

### విజయవాడలో సహాయ చర్యలు పర్యవేక్షించిన ప్రత్తిపాటి పుల్లారావు







(శుభోదయం న్యూస్) : సీఎం చంద్రబాబు చొరవ, ప్రయత్నంతోనే శరవేగంగా కేంద్రం నుంచి రాష్ట్రానికి సాయం అందుతోందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారా వు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానిదే ఈ ఘనత అని స్పష్టం చేశారు. విజయవాడ వరద విలయం జరిగిన మొదటిరోజు నుంచి ముఖ్యమంత్రి కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సాయాన్ని తీసుకుంటున్నారని, ఇప్పుడు స్వల్ప వ్యవధిలోనే కేంద్రమంత్రులు పర్యటించడం, కేంద్రం ఆర్థికసాయం కూడా ప్రకటించడం అన్నీ మరొకరికి సాధ్యమయ్యేవే కావన్నారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 45వ డివిజన్ పరిధిలో 4వ రోజూ ఆయన వరద పరిస్థితి, పునరావాస కార్యక్రమాలు పర్యవేక్షించారు. క్షేత్రస్థాయిలో అధికార యంత్రాంగానికి సూచనలు, సలహాలు ఇస్తూ బాధితులకు సకాలంలో సాయం అందేలా చూశారు. నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు, మాజీ ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డితో కలిసి వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయ చర్యల్ని పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు శుక్రవారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని సితార జంక్షన్, జోజినగర్, కబేళా సెంటర్, రోటరీనగర్, దాశరథి వీధి, మిల్క్ ఫ్యాక్టరీ రోడ్డు, తదితర ప్రాంతాల్లో బాధితులకు అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అవసరమైన చోట్ల బాధితులకు ఆహారం, నీళు అందేలా దిశానిర్దేశం చేస్తూ ముందుకు సాగారు. ముంపు ప్రాంతాల్లో ట్రాక్టర్‌పై తిరుగుతూ బాధితుల నుంచి సమస్యలు, అందుతున్న సాయాన్ని అడిగి తెలుసుకున్నారు. వరద బాధితుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైద్యశిబిరాలను పరిశీలించి వైద్యులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. బాధితుల నుంచి అందుతున్న ఫిర్యాదులు ఎప్పటికప్పుడు సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేశారు. వరద బాధితులకు ఆహారం, తాగునీటి ప్యాకెట్లు అందుతున్న తీరుపై స్వయంగా పర్యవేక్షించారు. ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు అందేలా చూస్తామని బాధితులకు భరోసా కల్పించారు. ప్రజలకు ఏ అవసరం వచ్చినా అందుబాటులో ఉండాలని సీఎం ఆదేశించారని.. సహాయ చర్యల్లో అలసత్వం వహిస్తే ఎవర్నీ ఉపేక్షించవద్దనీ చెప్పారన్నారు. అనంతరం కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ పర్యటనపై మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి దేశంలో అత్యంత సీనియర్ నేతగా ఉన్న చంద్రబాబు సమకాలీకులు ఆయన్నారు. వీరిద్దరూ ఈరోజు దేశంలో అనుభవజ్ఞులైన నేతలని, శివరాజ్‌సింగ్ చౌహాన్ 3సార్లు మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రిగా చేసి ప్రస్తుతం కేంద్రమంత్రిగా ఉంటే, ఇక్కడేమో చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రిగా ఉన్నారన్నారు. చంద్రబాబు ఆ అనుభవం మొత్తాన్ని కష్టాల్లో ఉన్న ప్రజల కోసమే వెచ్చిస్తున్నారని, క్షణం తీరికలేకుండా నిద్రహారాలు మానేసి కలెక్టరేట్‌లో బస్సులోనే ఉంటూ పేద ప్రజల గురించి ఆలోచిస్తున్నారన్నారు. విపక్ష జగన్‌రెడ్డి మాత్రం ఇందుకు పూర్తి విరుద్ధంగా సాక్షి పత్రిక, ఛానెల్ ద్వారా దుష్ప్రచారం, విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. విమర్శించడానికే సాక్షి పత్రిక, ఛానెల్ పెట్టుకున్నట్లు కనబడుతోంది తప్ప వాస్తవాలు ప్రచురించడం లేదన్నారు. కానీ జగన్‌రెడ్డి, ఆ పార్టీలో ఉండే ఒకరిద్దరు విమర్శలు చేస్తున్నారు తప్ప ప్రజలంతా చాలా సంతోషంగా ఉన్నారన్న ప్రత్తిపాటి ప్రజలే తమకు అన్ని సేవలు అందుతున్నాయని చెబుతున్నా రన్నారు. జరిగిన నష్టంపై ఆదుకోవాలనే వారు అడుగుతున్నారని, ఆ దిశగా కూడా చంద్రబాబు చర్యలు చేపట్టారన్నారు. బీమా కంపెనీల ద్వారా, ప్రభుత్వపరంగా ఎలా వీలైతే అలా ఆర్థిక సాయం చేయాలనే ఆలోచన చేస్తున్నారన్నారు. దాతలూ స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారని, ఏదొక విధంగా సహాయపడాలనే ఆలోచన ప్రతిఒక్కరిలో కలుగుతుందన్నారు. జగన్ రెడ్డి వారి చూసైనా కాస్త బుద్ధి మార్చుకుంటే మేలని హితవు పలికారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు.

## విజయవాడ వరద బాధితులకు శాంతినిలయం, ప్రార్ధనా శక్తి సాయం



(శుభోదయం న్యూస్) : గత కొన్ని రోజులుగా విజయవాడలో ఇబ్బందులు పడుతున్న వరద బాధిత కుటుంబాలకు సహాయం నిమిత్తం గురువారం 5 వ తారీఖు స్థానిక పురుషత్తమపట్నం దివ్య శాంతి నిలయం మరియు ప్రార్ధనాశక్తి మినిస్ట్రీస్ హైదరాబాద్ వారి ద్వారా 12,000 వాటర్ బాటిల్స్, పులిహోర, బిస్కెట్స్, బ్రెడ్, పాలు, క్యాండిల్స్ పంపిణీ చేసిన్నట్టు శాంతినిలయం అధ్యక్షుడు బ్రదర్ నందమూరి క్రిస్టర్ గారు తెలియజేసారు. శాంతినిలయం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక శాంతినిలయం యూత్ సభ్యులు మరియు క్రాస్ గాస్పెల్ మినిస్ట్రీస్ అధ్యక్షుడు బ్రదర్ తెలగతోటి రత్నకుమార్, యూత్ పాల్గొన్నారు. శాంతినిలయం అధినేత బ్రదర్ నందమూరి క్రిస్టర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన దాతలు ప్రార్ధనా శక్తి అధినేత శ్రీ చిక్కం ఇస్సాకు గార్కి కృతజ్ఞతలు తెలియయజేశారు. ఈ కార్యక్రమంలో రాఫా అఖిల్ ఆడమ్స్, బ్రదర్ జె. చక్రవర్తి, బ్రదర్ జోసెఫ్, బ్రదర్ టి. రత్నకుమార్, మరియు విజయవాడ పాస్టర్లు దానియేలు, లూథర్ పాల్, ఎలీషా పాల్గొని సహాయాన్ని పంపిణీ చేశారు.

## మానవత్వం చాటుకున్న చిత్తూరు జిల్లా ఎస్.బి. హెడ్ కానిస్టేబుల్ శ్రీ మురళి కృష్ణ



స్టేట్ బ్యూరో, (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇటీవల సంభవించిన భారీ వర్షాలు, వరదలు ప్రజలకు తీవ్ర నష్టం కలిగించాయి. ఈ విపత్తు వల్ల అనేక మంది నిరాశ్రయులై, జీవితాలు దెబ్బతిన్నాయి. బాధితులను ఆదుకోవడానికి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సహాయం చేయడంలో ముందుకు వచ్చారు.ఈ క్రమంలో చిత్తూరు జిల్లాలో ఎస్.బి. హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీ మురళీ కృష్ణ , తన వంతు సాయంగా 25 వేల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ శ్రీ వి.ఎన్.మణికంఠ చందోలు, ఐపీఎస్ కి ఈరోజు ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో అందజేశారు. తన సహాయంతో మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా, జిల్లా ఎస్పీ శ్రీ మురళీ కృష్ణ ని ప్రశంసిస్తూ, “మీరు చూపించిన సేవాభావం అందరికీ ఆదర్శప్రాయంగా నిలవాలి” అని పేర్కొన్నారు.

## 87వ వార్డ్ లో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం...

### ముఖ్య అతిథులుగా జోనల్ కమిషనర్, రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్



విశాఖపట్నం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్ ):గాజువాక నియోజకవర్గం 87 వార్డు పరిధి లక్ష్మీపురం గ్రామంలో డ్రై డే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జోనల్ కమిషనర్ మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి,87వ వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాథం






(జగన్) పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మంచినీటిలో పుట్టే దోమల పట్ల జాగ్రత్తలు వాహించాలని, మన ఇంటి పరిసరాల్లో ఉండే నీటి నిలవలు ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని అన్నారు.అనంతరం పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమల నగర్ లో మట్టి వినాయక ప్రతిమలు కాలనీ అసోసియేషన్ వారు ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు రాజన్ రాజు,జాన్ రమేష్, ఆనంద్ కుమార్, అశోక్ వర్మ, తిరుమల నగర్ అసోసియేషన్, సానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, సూపర్వైజర్ నరేష్, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ లక్షణాలను గుర్తించిన వారికి త్వరగా నిర్ధారణ పరీక్షలు చేయండి

### చిత్తూరు జిల్లా జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి



(శుభోదయం న్యూస్) : తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి నేడు జరిగిన చిత్తూరు జిల్లా జడ్పీ సాధారణ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి తిరుపతి జిల్లా పరిధిలో క్యాన్సర్ స్క్రీనింగ్ గూర్చి వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు పలు ప్రశ్నలు సంధించారు. వైద్య ఆరోగ్య శాఖ వారు ఇచ్చిన లెక్కల ప్రకారం 77,717 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేశామని 190 మందికి క్యాన్సర్ నిర్ధారణ అయిందని వారు జడ్పీ సమావేశంలో ఇచ్చిన డ్యాకుమెంటులో పొందుపరిచ బడింది.ఈ సమావేశంలో ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నేత్రుత్వంలోని గత ప్రభుత్వ హయాంలో దేశంలోనే మొట్ట మొదటగా మన రాష్ట్రంలో తిరుపతి జిల్లాలో రెండు “పింక్ బస్సుల”లో క్యాన్సర్ స్క్రీనింగ్ ల్యాబ్ లు ఎర్పాటు చేయబడిందని వీటి ద్వారా ఆయా ప్రాంతాలలో క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆయన అన్నారు. అల్ట్రా సౌండ్, ల్యాబ్ టెస్ట్ వంటి పరీక్షలు స్విమ్స్ తో అనుసంధానం చేయబడిందని అన్నారు.19 ప్రైమరీ హెల్త్ సెంటర్ల పరిధిలో 2,70,234 మంది ఉండగా ఎం.ఎల్.హెచ్.పి ల ద్వారా 1,76,776 మందిని సర్వే చేసారని అందులో 78,847 మందికి క్యాన్సర్ పాజిటివ్ లక్షణాలు ఉన్నాయని గుర్తించడం జరిగిందని అన్నారు. ఇందులో క్యాన్సర్ నిర్ధారణ కోసం “పింక్ బస్సు” వద్దకు తీసుకు రాబడినవారు 8053 అని అందులో 929 మందికి క్యాన్సర్ ఉందని నిర్ధారణ అయిందని అన్నారు. కానీ “పింక్ బస్సు” వద్దకు నిర్ధారణ పరీక్షలకు తీసుకు రావలసిన వారు సుమారు 70 వేల మంది ఉన్నారని వారిని “పింక్ బస్సు” వద్ద స్క్రీనింగ్ చేసినట్లుయితే మొదటి దశలోనే క్యాన్సర్ గుర్తించి చికిత్స అందించడం వలన క్యాన్సర్ బారిన పడ్డ వారిని కాపాడవచ్చని ఎంపీ గురమూర్తి అన్నారు. క్యాన్సర్ నిర్ధారణ అయిన 929 మందిలో స్విమ్స్ హాస్పిటల్ లో రకరకాల క్యాన్సర్ తో 250 మంది చికిత్స పొందుతున్నారని అన్నారు. ఎందుకు అధికారులతో సమన్వయం చేసుకొని సరైన డేటాని పొందు పరచడం లేదని అధికారులని నీలదీశారు.ప్రాథమిక స్థాయిలో క్యాన్సర్ లక్షణాలను గుర్తింపబడిన అందరికి క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడంలో ఎందుకు జాప్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. అలాగే క్యాన్సర్ నిర్ధారణ అయిన వారికి ప్రతి ఒక్కరికి చికిత్స అందేలా చేయాలని వారిని కోరారు. క్యాన్సర్ వలన దేశంలో ప్రతి యేటా 9,16,000 వేల మంది మరణిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

# పోస్టల్ డెలివరీ మరిచిన సిబ్బంది..

## రెండు నెలలు గడిచిన కూడా డెలివరీ చేయని సిబ్బంది అలసత్వం

### గగ్గోలు పెడుతున్న వినియోగదారులు




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గం పామూరు పోస్ట్ ఆఫీస్ నందు కొందరు దిగువ స్థాయి ఉద్యోగుల అలసత్వం వల్ల పోస్టల్ వినియోగదారులు తీవ్ర అవస్థలకు గురవుతున్నారు అని పట్టణ ప్రజలు బహిరంగంగా వ్యాఖ్యానిస్తున్నారు. నెలలు గడుస్తున్నా కూడా డెలివరీలు ఇవ్వకుండా మూలన పడవేసి చోద్యం చూస్తూ ఉండడం పట్ల వినియోగదారులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. కొందరికిఁనెల తరువాత డెలివరీలు, మరికొందరికి రెండు నెలల తరువాత డెలివరీలు చేస్తూ ఉండడంవల్ల అత్యవసర సమాచారాలు మిస్ అవుతున్నట్లు వినియోగదారులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు చేపట్టి వినియోగదారులకు సత్వర సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన దారపనేని



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గ ప్రజలకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని, ప్రకృతిని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మట్టి ప్రతిమలను పూజించి నవరాత్రుల అనంతరం వాటిని చెరువులు, కుంటలు, నదుల్లో పూజాపత్రితో పాటు కలపడం వలన జలాలు శుద్ధి అవుతాయని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను జలవనరుల్లో కలిపితే నీటి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని, దారపనేని చంద్రశేఖర్ ఆకాంక్షించారు.

### బంగారు షాపుల యజమానులతో

# సమావేశమైన సీఐ భీమా నాయక్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని బంగారు షాపుల యజమానులతో పామూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం భీమా నాయక్ శుక్రవారం స్థానిక సర్కిల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ షాపుల యజమానులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా అపరిచితులు ద్వారా పాత బంగారం కొనుగోలు చేయవద్దని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ సమస్యపై దృష్టి ఉంచి వ్యాపార సముదాయాల వద్ద వాహనాలకు పార్కింగ్ ఉండేలా చర్యలు చేపట్టాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో జి రామారావు, యాదాల వెంకట సాయి కిరణ్, ఏల్చూరి రవి, పాబోలు రమేష్, నటుకుల కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

### పామూరు పట్టణ ప్రజలకు

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన మెంటా నరసింహారావు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గ ప్రజలకు, ముఖ్యంగా పామూరు పట్టణ ప్రజలకు ఆర్యవైశ్య ప్రముఖులు టిడిపి యువ నాయకులు మెంట నరసింహారావు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని, ప్రకృతిని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మట్టి ప్రతిమలను పూజించి నవరాత్రుల అనంతరం వాటిని చెరువులు, కుంటలు, నదుల్లో పూజాపత్రితో పాటు కలపడం వలన జలాలు శుద్ధి అవుతాయని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను జలవనరుల్లో కలిపితే నీటి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన కొలిపర్తి మారుతి కుమార్



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య యువజన విభాగం ప్రకాశం జిల్లా అధ్యక్షులు కొలిపర్తి మారుతి కుమార్ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని, ప్రకృతిని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మట్టి ప్రతిమలను పూజించి నవరాత్రుల అనంతరం వాటిని చెరువులు, కుంటలు, నదుల్లో పూజాపత్రితో పాటు కలపడం వలన జలాలు శుద్ధి అవుతాయని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను జలవనరుల్లో కలిపితే నీటి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.c

# వరద బాధితుల సహాయార్థం
# విరాళాలు సేకరిస్తున్న అక్షర కాలేజ్ విద్యార్థులు




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్ ): అనుకోని విపత్తు సంభవించి విజయవాడ ను అతలాకుతలం చేసిన వరదల్లో ఎందరో నిరాశ్రయులయ్యారు. వారికి అండగా నిలిచి, ఆర్థికంగా సహకారం అందించాలనే సదుద్దేశంతో పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అక్షర కాలేజ్ యాజమాన్యం, సిబ్బంది, విద్యార్థులు పట్టణంలో విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్ట సమయంలో బాధితులకు అండగా నిలవడం మానవ ధర్మం అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

### గణేష్ విగ్రహాలకు ఆర్థిక సహకారం

# అందించిన యర్ర చిన్న బ్రహ్మయ్య

## బ్రహ్మయ్యను అభినందించిన టిడిపి శ్రేణులు





ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): నెల్లూరు జిల్లా వరికుంటపాడు మండలం కేంద్రం లోని టిడిపి కార్యలయంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో యర్ర చిన్న బ్రహ్మయ్య ఆర్థిక సహకారంతో వినాయక విగ్రహాలకు 5వేల నగదు,లడ్డును కన్వీనర్ మధుసూదన్ రావు, చిన్న బ్రహ్మయ్య చేతులమీదుగా కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిన్న బ్రహ్మయ్య మాట్లాడుతూ 2024 ఎన్నికలలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు గెలవాలని గణేశ్వర స్వామికి మొక్కుకోవడం జరిగిందని అన్నారు. తన మొక్కును తీర్చుకునేందుకు ఈ ఏడాది వరికుంటపాడు మండలంలోని వినాయక విగ్రహాలకు తన వంతు సహాయ సహాకారలు అందించినట్లు చిన్న బ్రహ్మయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రావెళ్ళ నాగేంద్ర, వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు, తెలుగు యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ, పి శ్రీకాంత్ యాదవ్, పోకా మహేష్, తాతపూడి లాబాన్, కొండల్ యాదవ్, పాలకొల్లు భాస్కర్ రెడ్డి, నాదెళ్ల రాజా, ఆలేటి భాను కుమార్, ఎం తిరుపతిరెడ్డి పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య యువత ఆధ్వర్యంలో గణనాధులు కొలువయ్యేందుకు ముస్తాబవుతున్న మండపాలు



ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్న గణేష్ ఉత్సవాలకు పట్టణంలోని పలు వీధులలో మండపాలు ముస్తాబు అయ్యాయి. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం వద్ద ఆర్యవైశ్య యూత్ ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించుటకు మండపం సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య యువకులు మాట్లాడుతూ గతానికి మించి గణేష్ ఉత్సవాలు నిర్వహిస్తామని , స్వామి దీవెనలతో ఉత్సవాలు ఘనంగా జరగాలని విగ్నేశ్వరుని వేడుకుంటున్నట్లు వారు తెలిపారు.

# కనిగిరి నియోజకవర్గం ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

## -వైసీపీ ఇన్చార్జ్ దద్దాల నారాయణ యాదవ్



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):వినాయక చవితి పండుగ సందర్భంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. కనిగిరి నియోజకవర్గం ప్రజలందరికీ గణనాథుని ఆశీస్సులు ఉండాలని, క్షేమ, స్థైర్య, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఇటీవల కురిసిన వర్షాలకు విజయవాడలో నిరాశ్రయులైన ప్రజలు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ప్రజల సమగ్రాభివృద్ధికి, పేదల సంక్షేమానికి ఎదురవుతున్న విఘ్నాలన్నీ తొలగిపోయి, ప్రజలందరికీ విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో మరింత అభివృద్ధి చెందాలని ముఖ్యమంత్రి అభిలషించారు.

## సెయింట్ మార్క్స్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ముందస్తు వినాయక చతుర్థి ఉత్సవాలు




ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్): విద్యార్థులు మట్టి, గోధుమపిండి, మైదాపిండి మొదలైన వాటితో బుజ్జి బొజ్జ వినాయక ప్రతిమలు చేసి ప్రదర్శించారు.ప్రిన్సిపాల్ యం. జయకుమార్ మాట్లాడుతూ విద్యార్థులలోని శిల్పకళా నైపుణ్యాన్ని మెచ్చుకున్నారు.వినాయకుడు సిద్ధి,బుద్ధి ,విజ్ఞానం మొదలైన వాటికి ప్రతీకని,ఆయనను అనుసరించి విద్యార్థులు కూడా విజ్ఞాన సంపాదించుకొని సూక్ష్మ బుద్ధితో ఉండే విధంగా



వినాయకుని కోరుకోవాలని,విద్యార్థులకు అవసరమైన విజ్ఞానం గణేశుడు అందించాలని ప్రార్థించారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఉత్సాహంగా పాల్గొని వినాయక వ్రత సంకల్పాన్ని అందరికీ తెలియజేశారు.విద్యార్థులకు తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు,పట్టణ ప్రజలకు సెయింట్ మార్క్స్ స్కూల్ తరపున వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు.

## వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన ముల్లంగి రవీంద్రారెడ్డి



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా వైయస్సార్ పార్టీ యూత్ జాయింట్ సెక్రటరీ ముల్లంగి రవీంద్రారెడ్డి ప్రకాశం జిల్లా ప్రజలకు, ప్రత్యేకంగా కనిగిరి నియోజకవర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. వినాయక చవితి పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపు కోవాలని ఆయన అన్నారు . ప్రతి ఒక్కరూ మట్టి విగ్రహాలనుపూజించాలని, ప్రకృతిని రక్షించి, పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. ప్రతి కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా జరుపుకోవాలని ముల్లంగి రవీందర్ రెడ్డి ఆకాంక్షించారు.c

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

### మండల తెదేపా సీనియర్ నాయకులు



సీనియర్ నాయకుడు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్ | మాజీ జెడ్పీటీసి సభ్యుడు నాగభూషణ్ నాయుడు

నల్లచెరువు, (శుభోదయం న్యూస్): మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి జరుపుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వాదలపల్లి అబ్దుల్ ఖాదర్,మాజీ జడ్పిటిసి సభ్యులు నాగభూషణ్ నాయుడు కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.శనివారం జరుపుకోనున్న వినాయక చవితితో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.విగ్నేశ్వరుడి ఆశీస్సులతో మండలంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని ఆశించారు.వినాయక చవితి వేడుకలు గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా ఆనందంగా నిర్వహించుకోవాలని కోరారు.

### మండల హిందూ సోదర సోదరీమణులకు

# వినాయక చవితి శుభాకాంక్షలు

## మండల ఖాజీ అమీర్ ఖాన్



నల్లచెరువు, (శుభోదయం న్యూస్): మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి జరుపుకోవాలని మండల ముస్లిం మైనార్టీ ఖాజి అమీర్ ఖాన్ కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలందరికీ విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు. హిందూ సోదరులు శనివారం జరుపుకోనున్న వినాయక చవితితో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.విగ్నేశ్వరుడి ఆశీస్సులతో మండలంలోని ప్రతి ఒక్క హిందూ సోదరుల కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని ఆశించారు.వినాయక చవితి వేడుకలు గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా ఆనందంగా నిర్వహించుకోవాలని కోరారు.

# ఎంపీ కార్యాలయంలో ప్రజా దర్బార్



బాపట్ల పట్టణం, (శుభోదయంన్యూస్) సెప్టెంబర్ 6 : బాపట్ల జిల్లా బాపట్ల పట్టణంలోని ఎంపీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి పార్లమెంట్ పరిధిలోని వివిధ నియోజకవర్గాల నుండి పెద్ద ఎత్తున



తరలివచ్చిన ప్రజలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకుని వారు అందించిన వినతులను స్వీకరించి వాటి పరిష్కారం కొరకు కార్యాలయ సిబ్బందికి తగు సూచనలు చేసిన లోక్ సభ ప్యానెల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణప్రసాద్ గారునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపీ గారు చేస్తున్న కృషిని అందరూ హర్షిస్తున్నారు.

# పండగకు ఊరెళ్తూ కారు ఓవర్‌టేక్.. 12 మంది దుర్మరణం




ఉత్తర్ ప్రదేశ్‌లోని ఆగ్రా - అలీఘడ్ నేషనల్ హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఎదురుగా వెళ్తున్న వాహనాన్ని ఓవర్‌టేక్ చేయబోయిన కారు ఎదురుగా వస్తున్న బస్సుని వేగంగా ఢీకొంది. ఈ ఘోర రోడ్డు ప్రమాదంలో 12 మంది అక్కడికక్కడే చనిపోయారు. మరో 16 మంది తీవ్రంగా గాయపడ్డారు. గాయపడ్డ వారిలోనూ కొంతమంది పరిస్థితి విషమంగా ఉందని తెలుస్తోంది. బస్సు, కారు రెండూ కూడా అతివేగంగా వచ్చి ఎదురెదురుగా ఢీకొనడం వల్లే ఈ ఘోర ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.

## మహిళ మృతి కేస్ లో ముద్దాయిలు అరెస్టు...

### మీడియా ముఖంగా వెల్లడించిన గుంటూరు జిల్లా ఎస్పీ ఎస్.సతీష్ కుమార్...



(శుభోదయం న్యూస్ ):ముగ్గురు మహిళ ముద్దాయిలను అరెస్టు చేసిన తెనాలి పోలీసులు...1) ముడియాల వెంకటేశ్వరీ- 322) మునగప్ప రజినీ-403) గొంతు రమణమ్మ-60సుమారు రెండు నెలల క్రితం చేబ్రోలు క్వారి దగ్గర అనుమానాస్పద స్థితిలో చనిపోయిన మహిళ...మృతురాలు తెనాలి లోని యడ్లలింగయ్య కాలని కి చెందిన నాగూర్ బీ గా గుర్తింపుఈ హత్యల్లో ప్రథమ ముద్దాయి మూడియాల వేంకటేశ్వరి 32 (బుజ్జి) కాంబోడియా లో సైబర్ నేరలలో పాల్గొన్నట్లు తెల్పిన ఎస్పీ...డబ్బు అప్పు తీసుకున్న వ్యక్తులను ప్లాన్ చేసి డ్రింక్ లో సైనెడ్ కలిపి చంపుతునట్టు గుర్తించాం అన్న ఎస్పీ...ఇంతకు ముందు కూడా పాలూ హత్య నేరాలలో ఇమే పాత్ర ఉన్నట్లు వెల్లడి...హత్య నేరాలు ఒప్పుకోవడంలి తో రిమాండ్ కి తరలిస్తున్నాం అనీ వెల్లడించిన ఎస్పీ...

## తీవ్రంగా నష్టపోయాం...

## పెద్దమనసుతో సాయం అందించి ఆదుకోండి

### కేంద్రమంత్రి చౌహాన్ కు మంత్రి నారా లోకేష్ విన్నపం



అమరావతి(శుభోదయం న్యూస్ ): చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో కృష్ణానదికి వరద రావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కృష్ణానది వరద నష్టం వివరాలను మంత్రి లోకేష్ కేంద్ర మంత్రికి నివేదిస్తూ... తీవ్రంగా నష్టపోయిన తమ ప్రజలు తిరిగి సాధారణ స్థితికి చేరుకునేందుకు పెద్దమనసుతో సాయం అందించాలని కోరారు. వరద సమయంలో ముఖ్యమంత్రి అప్రమత్తతతో వ్యవహరించి ప్రాణనష్టాన్ని నివారించ గలిగారని తెలిపారు. వరద ముంపుతో నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించేందుకు గన్నవరం ఎయిర్ పోర్టుకు చేరుకున్న కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కు మంత్రి నారా లోకేష్ గురువారం మధ్యాహ్నం స్వాగతం పలికారు. తర్వాత ఏరియల్ సర్వే ద్వారా బుడమేరు, క్యాచ్‌మెంట్ ఏరియాలను కేంద్ర మంత్రి పరిశీలించారు. అక్కడ నుంచి వరద ప్రభావిత ప్రాంతాలైన జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్‌సింగ్ నగర్ లను ఏరియల్ సర్వే ద్వారా పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన నష్టాన్ని మంత్రి లోకేష్ కేంద్ర మంత్రికి వివరించారు. ఏరియల్ సర్వే అనంతరం ముఖ్యమంత్రి నివాసంలోని హెలీప్యాడ్ వద్ద లాండ్ అయి, అక్కడ నుంచి రోడ్డు మార్గంలో వరద వల్ల దెబ్బతిన్న ప్రకాశం బ్యారేజీ గేట్లను పరిశీలించారు. గేట్ల మరమ్మత్తుల పనుల వివరాలను లోకేష్ కేంద్ర మంత్రికి తెలియజేసారు. తర్వాత జక్కంపూడి మిల్క్ ఫ్యాక్టరీ, కండ్రిక, అజిత్ సింగ్ నగర్, అంబాపురం, విజయవాడలోని వరద ప్రభావిత ప్రాంతాలను కేంద్ర మంత్రి చౌహాన్, మంత్రి లోకేష్ తో కలిసి ఎన్డీఆర్ఎఫ్ బోటుపై తిరుగుతూ పరిశీలించారు. భారీవరద కారణంగా బుడమేరుకు పడిన గండ్లు పూడ్చేందుకు రేయింబవళ్ళు శ్రమిస్తున్నామని లోకేష్ చెప్పారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి చౌహాన్ స్పందిస్తూ... వరద కారణంగా జరిగిన నష్టాన్ని త్వరితగతిన భర్తీ చేసేందుకు సాయం అందిస్తామని చెప్పారు. వరద బాధిత ప్రజలను సాదారణ స్థితికి తెచ్చేందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి చౌహాన్ పర్యటనలో లోకేష్ తో పాటు మరో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీ పురంధరేశ్వరి, ఎమ్మెల్యే సుజనా చౌదరి పాల్గొన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల పర్యటన అనంతరం విజయవాడ కలెక్టరేట్ లోని కమాండ్ కంట్రోల్ రూమ్ కు చేరుకుని ముఖ్యమంత్రి చంద్రబాబును కలుసుకున్నారు. దెబ్బతిన్న ప్రాంతాలపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ లో వరద నష్టం వివరాలను కేంద్ర మంత్రి చౌహాన్ కు ముఖ్యమంత్రి వివరించారు. తర్వాత వరదనష్టంపై సీనియర్ ఐఏఎస్ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్రమంత్రి చౌహాన్ సమీక్షించారు. జరిగిన నష్టాన్ని కేంద్రమంత్రికి వివరించిన అధికారులు... నష్టంపై నివేదికలు అందజేశారు.

## కట్నం కోసం వేధింపులు టిడిపి నేత ఉమ్మి సన్నాసి రావు

## కట్నం కోసం కోడలికి వేధింపులు టిడిపి నేత ఓమ్మి సన్యాసిరావు అదనపు కట్నం కోసం కోడలికి వేధింపులు..




(శుభోదయం న్యూస్ ):తమకు రక్షణ న్యాయం చేయాలని సిపిని కలిసిన సన్యాసిరావు కోడలు రోహిణి. కోటి రూపాయల అదనపు కట్నం తేవాలని చిత్ర హింసలు. లి ఓమ్మి సన్యాసిరావు వలన తమ కుటుంబానికి ప్రాణహాని ఉంది.సన్యాసిరావు వేధింపులు వలన మా నాన్న బ్రెయిన్ స్ట్రోక్ కు గురయ్యారు. అధికార అండతో తమను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.. తన క్యారెక్టర్ ను తప్పుగా చిత్రీకరిస్తున్నారు.ఆడపిల్ల పుట్టిందని అత్తింటికి రా వద్దంటున్నారు.. రోహిణి.

## శరవేగంగా జరుగుతున్న పారిశుధ్య నిర్వహణ

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. యం



విజయవాడ (శుభోదయం న్యూస్ ):నగరపాలక సంస్థ పరిధిలోని వరద ప్రభావిత ప్రాంతంలో పారిశుద్ధ్య నిర్వహణ శర్వేగంగా జరుగు తున్నాయని, ప్రతి గంటకు బ్లీచింగ్ వేస్తూ ప్రజలు అనారోగ్య బారిన పడకుండా ఉండేటట్టు చూసుకోవాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా సున్నబట్టీలు సెంటర్ నుండి గుణదల వరకు వెళ్లే రోడ్డులో పారిశుద్ధ్య నిర్వహణను విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పరిశీలించారు, పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, వరదల వల్ల వచ్చిన వ్యర్థాలను శుభ్రపరుస్తుండాలని, ప్రతి గంటకు బ్లీచింగ్ వేస్తూ ప్రజలను అనారోగ్య బారిన పడకుండా చూసుకోవాలని అన్నారు. వరదల వల్ల వచ్చిన వ్యర్థాలను తొలగించడానికి విజయవాడ నగరపాలక సంస్థ వాహనాలు కాకుండా ప్రైవేట్ వాహనాల సహాయంతో శుభ్రపరుస్తుందని, పారిశుద్ధ్య నిర్వాహణకు ఇతర మున్సిపాలిటీ మరియు పంచాయతీల నుండి వచ్చిన పారిశుధ్ధ్య కార్మికులతో మాట్లాడి, వారు చేస్తున్న కృషి ఎనలేనిదని, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ వ్యర్థాలను తొలగిస్తూ సైడ్ కాలువల్లో పూడికలు తీస్తూ, రోడ్డుకి ఇరువైపులా బ్లీచింగ్ పౌడర్ చలుతూ పారిశుధ్య నిర్వహణ పక్కగా చేయాలని అన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల పరిశీలన



విజయవాడ (శుభోదయం న్యూస్ ):నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. యం శుక్రవారం సర్కిల్ వన్ పరిధిలో ఉన్న సితార సెంటర్లోని 41 నుండి 45వ డివిజన్ వరకు పర్యటించి పరిశీలించారు. లేబర్ కాలనీ చెక్ సెంటర్ వెంకటేశ్వర ఫౌండ్రి రోడ్ లో వరదలు వల్ల నిలిచిపోయిన నీళ్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న ప్రజలతో మాట్లాడి సమస్య గురించి తెలుసుకున్నారు సర్కిల్ వన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ ఎస్ ఎన్ ప్రసాద్ తో మాట్లాడి నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలను సురక్షితంగా చూసుకునే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. మరోవైపు పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా జరుపుతూ ప్రతిగంటకు బ్లీచింగ్ పౌడర్ ను వేస్తూ ప్రజలను అనారోగ్య బారిన పడకుండా చూసుకునేటట్టు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆ ప్రాంతంలో ప్రతిగంటకు ఒకసారి బ్లీచింగ్ చేస్తూ, పారిశుధ్య నిర్వాణ పక్కాగా జరిగేటట్టు చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతోపాటు, ఆర్డీఎంఏ ఓబులేసు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ ఎస్ ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## వరద ప్రభావిత ప్రాంతాలలో ఉచితంగా పంపిణీ చేసే నిత్యావసర సరుకులతో సిద్ధంగా ఉన్న వాహనాలు

విజయవాడ (శుభోదయం న్యూస్ ):బి. ఆర్. టి. ఎస్. రోడ్డు నుంచి ఇవి కొద్దిసేపట్లో బయలుదేరుతాయి.మొత్తం 1200 వాహనాలు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు.ఈ-పోస్ విధానంలో పంపిణీ చేయనున్నారు. రేషన్ కార్డు లేనివారికి ఆధార్ కార్డు ఆధారంగా సరుకులు పంపిణీ చేస్తారు.రాష్ట్ర పౌర సరఫరాల శాఖ, రెవెన్యూ, పోలీసు శాఖలు సమన్వయంతో ఉచిత పంపిణీ చేయనున్నారు.

## వరద బాధితులకు కొనసాగుతున్న సహాయక చర్యలు

### గొల్లపూడిలో ఎమ్మెల్యే కృష్ణప్రసాదు కార్యాలయం నుంచి భారీగా ఆహారం, తాగునీరు, పాలప్యాకెట్లు, రొట్టెలు కొవ్వొత్తులు, పెట్టెలు పంపిణీ.



ఎన్టీఆర్ జిల్లా,(శుభోదయం న్యూస్ ): విజయవాడ రూరల్, 06.09.2024.లివరద బాధితులకు సహాయ చర్యలు కొనసాగుతున్నాయి. మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకటకృష్ణప్రసాదు స్వయంగా ఈ సహాయ చర్యలను నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.లివరుసగా ఆరో రోజు శుక్రవారం నాడు మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా నిరాశ్రయులైన వరద బాధితులకు ఆహారం, తాగునీరు, పాలప్యాకెట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారువిజయవాడ రూరల్ మండలం జక్కంపూడి జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎం కాలనీలోని వరద బాధితులకు 30 వేల పాలప్యాకెట్లు, 60 వేల వాటర్ బాటిల్స్, 10 వేల అల్పాహార ప్యాకెట్లను శుక్రవారం ఉదయం పంపిణీ చేశారు.విజయవాడ రూరల్ మండలంలోని మిగిలిన వరద బాధిత గ్రామాల ప్రజలకు 26 వేలు అల్పాహార ప్యాకెట్లు, 10 వేల పాలప్యాకెట్లు పంపిణీ చేశారు.ఇబ్రహీంపట్నం, కొండపల్లి మున్సిపాలిటీ, రెడ్డిగూడెం, జి.కొండూరు మండలాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లోని నిరాశ్రయులకు 15 వేల పాలప్యాకెట్లు, 5వేల బిస్కట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు.ఇవికాక మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 30 వేలు మధ్యాహ్న భోజనం ప్యాకెట్లు, 70 వేల కొవ్వొత్తులు, 10 వేల అగ్గిపెట్టెలు, 1200 రొట్టెలు పంపిణీ చేశారు. వీటన్నింటినీ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల ద్వారా ఆయా ప్రాంతాలకు తరలించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు , ఎన్డీఏ మహాకూటమి నేతలు పాల్గొన్నారు.


## ప్రజల అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు

## డ్రోన్ ద్వారా యాంటీ లార్వే ఆపరేషన్లు

### విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ (శుభోదయం న్యూస్ ):నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్.ఎం ఆదేశాల మేరకు శుక్రవారం నిల్వ ఉన్న నీటిలో దోమలు రాకుండా ఉండేందుకు యాంటీ లార్వా ఆపరేషన్లు డ్రోన్ల సహాయంతో చేయమని అధికారులను ఆదేశించారు. ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులైన



నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అధునాతన పరికరాలను వినియోగించి దోమల సమస్యలను అరికట్టేందుకు విజయవాడ నగరపాలక సంస్థ వారు డ్రోన్ల సహాయంతో యాంటీ లార్వా ఆపరేషన్ వరద ప్రభావిత ప్రాంతాలలో చేస్తున్నారు. శుక్రవారం ఉదయం అజిత్ సింగ్ నగర్, కండ్రిక, రాజీవ్ నగర్, వాంబే కాలనీ, రామకృష్ణాపురం, కృష్ణలంక, కబేళ ప్రాంతాలలో డ్రోన్ల సహాయంతో యం. ఎల్ ఆయిల్ స్ప్రే ద్వారా దోమలను నియంత్రించుటకు చర్యలు తీసుకున్నారు విజయవాడ నగర పాలక సంస్థ అధికారులు.

## వరద బాధితులకు మరింత అండగా ఎమ్మెల్యే సుజనా చౌదరి



(శుభోదయం న్యూస్ ):విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని వరద బాధితులకు మరింత అండగా నిలిచేందుకు ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) ప్రయత్నిస్తున్నారు. గత ఆరు రోజులుగా నిర్విరామంగా, నిరంతరాయంగా, సుజనా ఫౌండేషన్ సిబ్బంది, ఎన్డీయే కూటమి నాయకులు, కార్యాలయ సిబ్బంది, వాలంటీర్ల సహకారంతో బాధితులకు అండగా ఉంటూ వారి బాగోగులు చూసుకుంటున్నారు. జమ్మలమడుగు భారతీయ జనతా పార్టీ శాసనసభ్యులు చిదిపి రాళ్ల ఆదినారాయణ రెడ్డి కూడా పశ్చిమ ప్రజలకు సేవలను అందించడానికి తమ వాలంటీర్లతో రంగంలోకి దిగారు. శుక్రవారం నుంచి పశ్చిమ నియోజకవర్గంలో పర్యటిస్తూ బాధితులకు అవసరమైన మందులు, నిత్యవసరాలు, దుప్పట్లు, పాల ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారు. ఉధృతి తగ్గినా కుడా వరద ముంపు కొనసాగుతుండడంతో రాజరాజేశ్వరి పేట, ఊర్మిళా నగర్, జోజీ నగర్, కేఎల్ రావు నగర్, జక్కంపూడి కాలనీ వంటి పలు ప్రాంతాలలో మోకాళ్ళ లోతులో నీరు ప్రవహిస్తుంది. వారందరికీ నిత్యవసరాలను అందించడానికి శాసనసభ్యులు సుజనా చౌదరి, ఆదినారాయణ రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారు.

## రెసిడెన్షియల్ స్కూల్ లలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పంచాయతీరాజ్ అధికారులు పర్యటించి కావలసిన మౌలిక సదుపాయాల వివరాలు సేకరించి వాటికి ఎస్టిమేషన్ ఏసి అట్టి పనులను 20 రోజుల్లోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ లు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నేషనల్ అప్రెంటిషిప్ మేళ

పెద్దపల్లి జిల్లా ప్రతినిది(శుభోదయం న్యూస్ ): పెద్దపల్లి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐ.టి.ఐ ల నందు ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, వెల్డర్, టర్నర్, మెషినిస్ట్, మెకానిక్ డీజిల్, మెకానిక్ మోటార్ వెహికిల్, ఎలక్ట్రానిక్ మెకానిక్, కోపా ట్రేడ్ పూర్తి చేసిన మరియు ఫలితాల కోసం వేచి చూస్తున్న అభ్యర్థులకు తేదీ. 09.09.2024 రోజున ఉదయం 09.30 గంటలకు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ. నందు ప్రధానమంత్రి నేషనల్ అప్రింటీస్షిప్ మేళా నిర్వహించనున్నట్లు పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ ప్రిన్సిపల్/కన్వీనర్ శ్రీ. బుసిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి మేళకు ఉషా ఎలక్ట్రానిక్ ,టాటా ఏరోస్పేస్, ఏం టార్ టెక్నాలజీస్ , వరుణ్ మోటార్స్, ఆదర్శ మోటార్స్. రాణే ఇంజిన్ వాల్వ్ ,ఐ. టీ. సి. టెక్నాలజీస్ హైదరాబాద్ మరియు కరీంనగర్ నుండి వివిధ కంపెనీలు వస్తున్నాయి . ఆసక్తి గల అభ్యర్థులు అప్రెంటీస్షిప్ వెబ్సైట్ నందు రిజిస్టర్ చేసుకుని సరియైన ధృవ పత్రాలతో (ఎస్ ఎస్ సి , ఐ టి ఐ , బయోడేటా, ఆధార్ కార్డ్, రెండు ఫోటోలు, ఇతర ధృవ పత్రాలతో) పెద్దపల్లి ప్రభుత్వ ఐ.టి.ఐ. లో హాజరు కాగలరు. వివరాల కొరకు ఎన్. మల్లికార్జున స్వామి , ట్రైనింగ్ ఆఫీసర్ అప్రెంటీస్షిప్ అడ్వైసర్ :9989616132 , టి. దత్తాద్రి, ట్రైనింగ్ ఆఫీసర్లను :9052487596 నెంబర్లతోసంప్రదించగలరు. ప్రిన్సిపల్ ప్రభుత్వ ఐ.టి.ఐ, పెద్దపల్లి

## పర్యావరణాన్ని దెబ్బ తీసే విధంగా పండుగలు జరుపుకోకూడదు.... అదనపు కలెక్టర్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి (శుభోదయం న్యూస్ ):పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా పండుగలు జరుపుకోకూడదని అదనపు కలెక్టర్. జి. శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు.శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయ సముదాయంలో కాలుష్య నియంత్రణ మండలి రామగుండం ద్వారా ఏర్పాటుచేసిన మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పూర్వకాలంలో పసుపు ముద్దలతో తయారుచేసిన గణపతులను పూజించేవారని, ఆ తరువాత మట్టితో తయారుచేసిన గణపతులను ఇంట్లో పెట్టుకొని పూజించేవారు కానీ ఇప్పుడు రకరకాల రంగులతో రసాయనాలతో కూడిన గణపతులను పూజిస్తూ పర్యావరణానికి హాని కలిగిస్తున్నామని తెలియజేశారు. కావున ప్రతి ఒక్కరూ మట్టి గణపతులను పూజిస్తూ పర్యావరణాన్ని కాపాడాల్సిందిగా కోరారు. అనంతరం అదనపు కలెక్టర్ జె. అరుణ శ్రీ తో కలిసి కార్యాలయ సిబ్బందికి మట్టి గణపతులను అందించారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి ఇ. ఇ. బి. బిక్షపతి, ఎ. ఇ. వీరేష్ మరియు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్సీపీ పార్టీ ఆధ్వర్యంలో ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ



రామగుండం: సెప్టెంబర్06, (శుభోదయం న్యూస్) స్థానిక రామగుండం కార్పోరేషన్ 46వ డివిజన్ కాకతీయ నగర్, నర్స్ క్వాటర్స్ నందు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మొలుగూరి మహేష్ ఆధ్వర్యంలో డివిజన్ మహిళలకు ఉచితంగా మట్టి వినాయకులను పంపిణీ చేయడం జరిగింది. ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగగా, ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలకు మట్టి వినాయకులను తన చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ " పీఓపీ వినాయక విగ్రహాల వలన జలకాలుష్యం పెరిగి, జల చరాలు చనిపోతున్నాయని, ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, పూర్వకాలంలో ప్రజలు మట్టి వినాయకులను పూజించి చెరువులు, కుంటలు, నదులను కాలుష్యం బారిన పడకుండా కాపాడుకున్నారని, ప్రస్తుతం ప్రజలందరూ మట్టి వినాయకులనే పూజించి, పర్యావరణాన్ని కాపాడాలని"



అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర, జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు, నాగుల శివకుమార్, కుమ్మరి నాగార్జున, సుందిళ్ల సూర్య, పాడిషెట్టి మణిదీప్, అరక సాయి,లలిత్ మొగిలి, గాజుల సతీష్, స్థానికులు జేమ్స్ రెడ్డి, రత్న మధు, అబ్బోజు శ్రీదేవి, పెద్ది స్వప్న, ఎలుకలపెల్లి విజయ, మొగిలి లలిత, ఆడెపు కుమారి, ములుకుంట్ల విజయ లతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి పట్టణంలో ని మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించిన సీపీ ..

వినాయక మండపాలను ఏర్పాటు చేసే వారు తప్పనిసరిగా ఆన్లైన్ లో అనుమతులు తీసుకోవాలి: పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్.,



పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి(శుభోదయం న్యూస్ ):వినాయక చవితి, నవరాత్రి ఉత్సవాలు, గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ సిఎం శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి, పెద్దపల్లి డిసిపి చేతన ఐపిఎస్ మరియు పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ గార్లతో కలిసి పెద్దపెల్లి పట్టణంలో పర్యటించి వినాయక నిమజ్జనం కార్యక్రమానికి సంబంధించి మినీ ట్యాంక్ బండ్ ను పరిశీలించి నిమజ్జనం రోజు క్రేన్స్ ఎక్కడ ఎక్కడ ఏర్పాటు చేయాలి, నిమజ్జనానికి వచ్చే వాహనాల రూట్ ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ మరియు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు గురించి మున్సిపల్ కమిషనర్ మరియు పోలీస్ అధికారులతో చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్- ఉన్-నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పోలీస్ స్టేషన్ల వారీగా కూడా పీస్ కమిటీ, మండపాల నిర్వాహకులతో కోఆర్డినేషన్ సమావేశాలు డీసీపీ, ఏసీపీ, సీఐ, ఎస్ఐ స్థాయిలో నిర్వహించడం జరిగిందని అన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. ఆన్లైన్ నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, కమిషన్ పరిధిలో ఎన్ని విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలుస్తుందని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. అదేవిధంగా కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో జరిగిన అల్లాలను దృష్టిలో పెట్టుకొని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈరోజు శుక్రవారం కావున ముస్లిం సోదరులు నమాజ్ కార్యక్రమాలు ఉంటాయి కాబట్టి ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలో భాగంగా మసీదుల వద్ద బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండపాల వద్ద ఎలాంటి డీజేలకు పర్మిషన్ లేదని భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని, ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా, కించపరిచే విధంగా, లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. పెద్దపెల్లి ప్రభుత్వ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ని సందర్శించి, వినాయక మండప నిర్వాహకులతో సీపీ గారు జరిగింది.సిపి వెంట పెద్దపల్లి మున్సిపల్ కమీషనర్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్సై లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జనోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలి

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్




గోదావరిఖని టౌన్: (శుభోదయం న్యూస్ ): గణేష్ నిమజ్జనోత్సవాలు ఈ ఏడు మరింత శోభాయమానంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని రామగుండం శాసన సభ్యులు ఎం. ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశించారు. గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై కార్పొరేటర్లు , కో ఆప్షన్ సభ్యులు వివిధ ప్రభుత్వ శాఖలు , ప్రభుత్వ రంగ సంస్థలు అధికారులు , , ఉత్సవ కమిటీ ప్రతినిధులతో శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మేయర్ బంగి అనిల్ కుమార్ అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎం ఎల్ ఎ మాట్లాడుతూ ఉత్సవాల నిర్వహణలో గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి లోటు పాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. గణపతి నవరాత్రులు ప్రారంభం అవుతున్న శనివారం నుండే పండుగ వాతావరణం కనిపించేలా నగరంలోని అన్నీ కూడళ్లను రంగు రంగుల సిరీస్ బల్బులతో అందంగా అలంకరించాలని అన్నారు. ఆయా సంస్థలు తమకప్పగించిన అన్ని పనులను సకాలంలో బాధ్యతాయుతంగా నిర్వర్తించి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని కోరారు. నిమజ్జనం రోజున గోదావరి బ్రిడ్జ్ , ప్రధాన చౌరస్తా లలో అదనపు లైటింగ్ కు అవసరమైన అదనపు ట్రాన్స్ ఫార్మర్ లు , లైన్లు ఏర్పాటు చేయడంతో పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎన్ పి డి సి ఎల్ అధికారులను ఆదేశించారు. సింగరేణి సంస్థ కూడా ప్రధాన రహదారుల వెంబడి అదనపు లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. గోదావరి బ్రిడ్జ్ పై నుండే విగ్రహ నిమజ్జన కార్యక్రమం నిర్వహించనున్న దృష్ట్యా అవసరమైన ప్లాట్ ఫామ్ లు , సిబ్బంది , యంత్రాలు , ఇంధనం అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. మంచిర్యాల జిల్లా వైపు నుండి కూడా నిమజ్జనానికి వాహనాలు గోదావరి బ్రిడ్జ్ వద్దకు రానున్న దృష్ట్యా తదనుగుణ%శీ%గా ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లు చేయాలని అన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరా , వాడకం నిరోధించడానికి పోలీస్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఏర్పడకుండా సాధ్యమైన%శీ%త వరకు గణపతి విగ్రహాల పరిమాణానికి తగినట్లుగా చిన్న వాహనాలనే రథాలుగా ఉపయోగించాలని కోరారు. మున్సిపల్ , పోలీస్ శాఖలచే ధృవీకరించబడి ప్రభుత్వ అనుమతి పొందిన గణపతి మండపాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గోదావరి నది ప్రవాహ తీవ్రత ను దృష్టిలో ఉంచుకొని రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేస్తున్నప్పటికీ ఎవరూ నదిలోకి దిగవద్దని సూచించారు. రోడ్లపై తిరుగుతున్న ఆవులను , ఎద్దులను గోశాలలకు తరలించాలని ఆదేశించారు. గోశాల నిర్వహణకు ము%శీ%దుకు వస్తే స్థలం కేటాయించడానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో ఎ సి పి రమేష్ మాట్లాడుతూ డి జే లకు అనుమతి లేదని స్పష్టం చేశారు. నిమజ్జనం విధులు నిర్వర్తిస్తున్న సిబ్బందిని రెండు షిఫ్ట్ లలో సర్దుబాటు చేసి కార్యక్రమం ముగిసేనతవరకు అంతరాయం లేకుండా కొనసాగేలా చూడాలని ఆయా సంస్థల అధికారులను కోరారు. మండప నిర్వాహకులు తమ వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి , బాల రాజ్ కుమార్ , కొలిపాక సుజాత , పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ , ముస్తఫా ,ఎ సి పి ( ట్రాఫిక్ ) నర్సింహులు , వన్ టౌన్ సి ఐ ఇంద్ర సేనా రెడ్డి , టూ టౌన్ సి ఐ ప్రసాద రావు , ట్రాఫిక్ సి ఐ రాజేంద్ర ప్రసాద్ , తహశీల్దార్ కుమార స్వామి , సింగరేణి ఎస్ ఇ చంద్ర శేఖర్ , డిప్యూటీ ఎస్ ఇ జే, శ్రీనివాస్ , వసంత కుమార్ , ఎన్ టి పి సి అధికారి సూర్యనారాయణ , ఆర్ ఎఫ్ సి ఎల్ అధికారులు , శుక్లా , వంశీ కృష్ణ , డి ఎం అండ్ హెచ్ ఓ ప్రమోద్ కుమార్ , ఎన్ పి డి సి ఎల్ హరీష్ ఎ ఇ ఫైర్ ఆఫీసర్ లక్ష్మీ నారాయణ , నాయకులు పాతపెల్లి ఎల్లయ్య , విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు అయోధ్య రవి ,వెంకన్న , భజరంగ్ దళ్ ప్రతినిధి సంపత్ యాదవ్ , ఉత్సవ కమిటీ ప్రతినధి జలంధర్ తదితరులు పాల్గొన్నారు.



## అడ్డగూడూర్ సంతలో జోరు వాన.....

## కూరగాయల విక్రయదారులకు తప్పని తిప్పలు ......



అడ్డగూడూర్, ( శుభోదయం న్యూస్): అడ్డగూడూర్ మండల కేంద్రంలో ప్రతి శుక్రవారం రోజున అడ్డగూడూర్ పట్టణ కేంద్రంతోపాటు చుట్టు పక్కల 17 గ్రామ పంచాయతీల రైతులతో పాటు ఆవాస గ్రామం అయిన మంగమ్మ గూడెం నుండి రైతులు వందల సంఖ్యలో మండల కేంద్రంలో నిర్వహించు సంతకు వచ్చి తమకు కావాల్సిన కూరగాయలతో పాటు నిత్యావసర సరుకులను వారం రోజులకు గాను సరిపడా సరుకులను తీసుకుపోయే వారు గత పోయిన శుక్రవారం సంత సమయంలో కూడా జోరు వాన సగం మందికిపైగా సంతకు రాకుండా ఇళ్లలోనే ఉండిపోయారు నేడు సంతలో కూడా అదే రిపీట్ అవుతుందేమోనని మండల ప్రజలు రైతులు భయపడుతున్నారు.అన్ని గ్రామాలకు అడ్డగూడూర్ మండల కేంద్రం సుమారుగా 6 నుండి 8 కిలోమీటర్ల దూరంకి మించి ఏ గ్రామం దూరం లేనందున చాలా వరకు సంతకు వచ్చి సరుకులను తీసుకెళ్ళడంతో ఆయా గ్రామాల్లో అయితే కనీసం కిరాణా షాపుల్లో కూరగాయలు కూడా చాలా వరకు దొరికే పరిస్థితి లేదు మండల ప్రజలు అంతా శుక్రవారం సంతకు అలవాటు పడిపోయారు.ఈ రోజు కూడా అలాగే భారీ వర్షం పడితే రేపొద్దున వ్యవసాయ పనులు చేసుకునే వారికి కూరగాయలు నిత్యావసర సరుకుల విషయంలో ఇబ్బందులు తప్పవని కొందరు సంతకు వచ్చిన వారు తెలిపారు.ఇప్పటికయిన వర్షం తగ్గితే చుట్టు పక్కల గ్రామాల నుండి వచ్చి సరుకులను తీసుకెళ్ళడం జరుగుతుందని మండల ప్రజలు అనుకుంటున్నారు.

## జిట్టా బాలకృష్ణరెడ్డి భౌతిక కాయనికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్ కుమార్....



అడ్డగూడూర్, (శుభోదయం న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మగ్ధుంపల్లి గ్రామంలో తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు జిట్టా బాలకృష్ణ రెడ్డి గారి భౌతిక కాయనికి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించినతుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్... తదనంతరం మాజీ ఎమ్మెల్యే కిశోర్ కుమార్ మాట్లాడుతూ....తెలంగాణ మరి దశ ఉద్యమ కారుడు జిట్టా బాలక్రిష్ణరెడ్డి చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని వేడుకుంటున్నానని అన్నారు.ఆయనతోపాటు మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య గారు, ఆర్.రవీంద్ర కుమార్ మరియు మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మి నరసింహ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తోటి ఉద్యమకారుడు చిట్టా బాలక్రిష్ణరెడ్డి మరణం తీరనిలోటు

ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ శ్రీకాంత్ రాజ్....



అడ్డగూడూర్, ( శుభోదయం న్యూస్) : తోటి ఉద్యామకారుడు జిట్టా బాలక్రిష్ణ రెడ్డి పార్థీవ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత్ రాజ్ తదనంతరం శ్రీకాంత్ రాజ్ మాట్లాడుతూ...తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి క్యాన్సర్ కి గురై ఈరోజు యశోద ఆసుపత్రిలో మరణించడం చాలా బాధాకరమని తెలిపారు. వ్యవసాయ క్షేత్రంలో పార్థివదేహాన్ని కి పూలమాల వేసి నివాళులర్పించి, నాటి ఉద్యమాల కాలంలో వారితో పాటు జైలులో గడిపిన క్షణాలను, ఉద్యమంలో పడిన ఇబ్బందులను గుర్తుచేసుకొని తీవ్ర మనోవేద గురైనారు. బాలకృష్ణా రెడ్డి గారి అంతిమయాత్రకు వారి కుమారుని తో కలిసి కర్ర వెయ్యడానికి వెళ్లడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

మండల ఏం.పి. యం. రవీంద్ర



నల్లచెరువు (శుభోదయం న్యూస్) : మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో వినాయక చవితి జరుపుకోవాలని మండల ఏం.పి.యం . రవీంద్ర కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల ప్రజలందరికీ విఘ్నాలు తొలగి విజయాలు చేకూరాలని ఆకాంక్షించారు.శనివారం జరుపుకోనున్న వినాయక చవితితో ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, అందరి జీవితాల్లో విఘ్నాలు తొలగిపోయి విజయాలు సిద్ధించాలని ఆకాంక్షించారు.విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో మండలంలోని ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో అభివృద్ధిలో ముందడుగు వేయాలని ఆశించారు.వినాయక చవితి వేడుకలు గణేష్ నిమజ్జనం కార్యక్రమాలు ప్రశాంతంగా ఆనందంగా నిర్వహించుకోవాలని కోరారు.

## మట్టి గణపతినే పూజిద్దాం....



సిద్దవటం, (శుభోదయం న్యూస్ ):ప్రకృతికి ఏమాత్రం హాని కలిగించని రీతిలో ఉండే మట్టి గణనాథుల్ని పూజకు వినియోగించాలని సిద్దవటం, ఎగువపేట, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎమ్ .శ్రీరాములు అన్నారు సహజరంగుల తో తయారుచేసిన మట్టి గణేష్ విగ్రహాలను ప్రోత్సహించి, పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని విద్యార్థులను కోరారు. చెరువులు, నదులకు నష్టం కలిగించే వ్యర్థ పదార్థాల వినియోగం తగ్గించాలని, మట్టి వినాయక ప్రతిమలను పూజిద్దామని పిలుపునిచ్చారు, పాఠశాల విద్యార్థులు మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని సిద్ధపటంలో ర్యాలీ నిర్వహించారు. “ మట్టి గణపతి ముద్దు- ప్లాస్టిక్ సహిత గణపతి వద్దు”. “మట్టి గణపతిని పూజిద్దాం- పర్యావరణాన్ని కాపాడుదాం” ,పెన్నా నది జలాన్ని కలుషిత రహితంగా ఉంచుదాం”లాంటి నినాదాలతో విద్యార్థులు , ఉపాధ్యాయులు సిద్ధవటం పుర వీధుల్లో ప్రజల అవగాహన కోసం ర్యాలీ నిర్వహించారు.

## ఢిల్లీ మిఠాయి స్వీట్ హోమ్ బేకరీ షాప్ ను ప్రారంభించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్




కామారెడ్డి, (శుభోదయం న్యూస్): జిల్లా కేంద్రంలో కొత్త బస్టాండ్ ఎదురుగా ఢిల్లీ మిఠాయి స్వీట్ హోమ్ బేకరీ నంకిన్ చాట్ జ్యూస్ షాప్ ను శుక్రవారం ప్రారంభించిన బిజెపి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బిజెపి కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు విపుల్ ప్రారంభోత్సవంలో పాల్గొని, ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంగా ఢిల్లీ మిఠాయి వాళ్ళ యాజమాన్యానికి మరియు కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలుపుతు చాలా రకాల స్వీట్స్ తో క్వాలిటీలో ఎలాంటి కాంప్రమైజ్ కాకుండా మంచి రుచికరమైన స్వీట్స్ అందిస్తున్నారని అలాగే రేపు రాబోయే వినాయక చవితి సందర్భంగా వినాయకుడికి సమర్పించే లడ్డు కూడా 200 రూపాయలకే కిలో తక్కువ ధరకే అందిస్తారని తెలిపారు. రాబోయే రోజుల్లో వ్యాపారం దిన దిన అభివృద్ధి చెందలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లు నరేందర్ రెడ్డి, రవీందర్ రావు, నాయకులు హరిక, కాట్రోత్ రవి, రాజు, రంజిత్, నరేష్, రెడ్డి, లింగం, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన సింగిల్ విండో చైర్మన్ ను పరమర్శించిన బిఆర్ఎస్ నాయకులు



కామారెడ్డి జిల్లా(శుభోదయం న్యూస్ ):-సదాశివ నగర్ సింగిల్ విండో చైర్మన్ కమలాకర్ రావు రోడ్డు ప్రమాదానికి గురైన విషయం తెలుసుకొని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించిన బారాస సీనియర్ నాయకులు పడిగెల రాజేశ్వరరావు, గాంధారి మండల పార్టీ అధ్యక్షుడు వజీర్, శివాజీ రావు, సదాశివనగర్ భారస సీనియర్ నాయకులు కళాలి సాయ గౌడ్, జిల్లా బిసి నాయకులు,జిల్లా గిరిజన నాయకుడు లింబాద్రి నాయక్ పరమర్శించారు.ఇటీవల మోటార్ సైకిల్ పై వెళ్తుండగా చిన్న ప్రమాదం జరిగి చేతి విరగడంతో ఆస్పత్రిలో చికిత్స పొంది ఇంటికి చేరిన విషయం తెలుసుకొని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని నాయకులు ఆకాంక్షించారు.

## పోల్కంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల హక్కుల పై అవగాహన



లింగంపేట్ (శుభోదయం న్యూస్ ):- మండలంలోని పోల్కంపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కామారెడ్డి జిల్లా బాలల పరిరక్షణ విభాగం సభ్యులు మాలోత్ మోహన్ మరియు బానోత్ సూర్య ప్రకాష్ బాలల హక్కుల పై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా బాల్య వివాహాలు జరుగుతున్నాయి. దీనికి కారణం బాలల హక్కుల పై అవగాహన లేకపోవడం. పిల్లల పైన ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడితే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అత్యవసర సమయంలో ఉచిత టోల్ ఫ్రీ 1098 వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం చేసిన ఎమ్ఈఓ రామస్వామి



లింగంపేట్, (శుభోదయం న్యూస్ ): మండల కేంద్రంలో శుక్రవారం బాలుర ఉన్నత పాఠశాల లింగంపేట్ లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.లింగంపేట మండలానికి సంబంధించిన 17 మందిని మండల ఉత్తమ ఉపాధ్యాయులుగా ఈరోజు సన్మానించుకోవడం జరిగిందని మండల విద్యాధికారి రామస్వామి తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎంపీడీవో నరేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులను గౌరవించుకోవడం తన బాధ్యత అని, ఉపాధ్యాయులు అందరూ చక్కగా పనిచేసి మండలానికి మంచి పేరు తేవాలని తెలియజేశారు. మండల రెవెన్యూ అధికారి నరేందర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతులలోనే ఉందని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ యొక్క కార్యక్రమానికి ఆర్థిక సహకారం అందించిన షెట్పల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వసుధ గారికి మండల విద్యాధికారి రామస్వామి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వివిధ సంఘాల బాధ్యులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, మరియు మండలంలోని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యోగివేమన విశ్వవిద్యాలయంను సందర్శించిన



సిద్దవటం, (శుభోదయం న్యూస్): స్థానిక శ్రీ నలంద పాఠశాల విద్యార్థులు సెప్టెంబర్ 6వ తేదీ శుక్రవారం న కడప యోగి వేమన విశ్వవిద్యాలయం నందు లలిత కళల విభాగం వారు ఏర్పాటు చేసిన చిత్రకళల ప్రదర్శనను శ్రీ నలంద చిన్నారులు సందర్శించారని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లక్ష్మణ స్వామి తెలిపారు .మీరు మాట్లాడుతూ నేడు నలంద పాఠశాల నుంచి 35 మంది విద్యార్థులు ఆర్ట్ గ్యాలరీ , బొటానికల్ పార్కు మరియు ఇన్సెక్టివ్ మ్యూజియంను సందర్శించడం అయినది. ఇందులో భాగంగా యోగివేమన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే కృష్ణారెడ్డి గారు, మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే ఇటువంటి కార్యక్రమాలలో పాల్గొని ఆవిభాగాల గురించి అవగాహన చేసుకోవడంచాలా ముఖ్యమని వారు తెలుపుతూ ఇటువంటి కార్యక్రమాలకు ప్రోత్సహించిన పాఠశాల యాజమన్యం ను వారు అభినందించారు. లలితకళ విభాగధిపతి డా”. కే. మృత్యుంజయ రావు గారు మరియు అకడమిక్ కన్సల్టెంట్ చిన్న రాయుడు ,వాసవి గార్లు చిత్రాన్ని ఎలా గీయాలి ప్రతి చిత్రం వెనుక దాగి ఉన్న నిగూఢమైన ఆంతర్యాన్నివిద్యార్థులకు చాలా చక్కగా వివరించారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో యోగి వేమన విశ్వవిద్యాలయం వైస్ ప్రిన్సిపల్ పి పద్మ, ఫైన్ ఆర్ట్స్ డిపార్ట్మెంట్ హెచ్ ఓ డిడా”. కే. మృత్యుంజయ రావు గారు , అకాడమిక్ కన్సల్టెంట్ ,చిన్న రాయుడు వెంకటేశు,వీరప్ప,వాసవి గారి ఆధ్వర్యంలో అన్ని శాఖలను సందర్శించడం జరిగినదని పాఠశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది బాబు ,భార్గవి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## వరద ముంపుకు శాశ్వత పరిష్కారం

వరద సమస్య పరిష్కారానికి త్వరలో ఓపెన్ డ్రైనేజీల నిర్మాణం

యుద్ధ ప్రాతిపాదికన ముంపు సమస్యను పరిష్కరిస్తాం: నీలం మధు ముదిరాజ్



పటాన్చెరు: (శుభోదయం న్యూస్): అధికారులతో కలిసి ముంపు కాలనీలలో పర్యటన తక్షణం వరద నీరు తొలగింపునకు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులకు సూచన జేసీబీల సహాయం తో కొనసాగుతున్న వరద నీరు తొలిగింపు ప్రక్రియ పర్యవేక్షించిన నీలం మధుగత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ఉన్న ముత్తంగి,ఇస్నాపూర్ చెరువుల నుంచి అలుగులు పారుతుండడంతో వరద నీరంతా రోడ్ల పై చేరి చిట్కుల్ గ్రామ పంచాయతీ పరిధిలో ముంపు కు గురైన పలు కాలనీలను మెదక్ పార్లమెంట్ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ పరిశీలించారు.శుక్రవారం ఉదయం పటాన్చెరు ఎంపీవో హరిశంకర్ గౌడ్, ఈఓ కవిత గార్లతో కలిసి రాధమ్మ కాలనీ, నాగార్జున కాలనీ, పార్థసారథి కాలనీలలో పర్యటించారు.హైవే రోడ్ వెంబడి ఉన్న వరద కాలువలు కనుమరు కావడంతో అలుగు నుంచి వచ్చే నీరంత భారీగా ఖాళీ ప్లాట్ లలో రోడ్లపై నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్న విషయాన్ని స్థానికులు ఆయన దృష్టికి తీసుకుని వచ్చారు.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ రోడ్లపై నిలిచిన నీటిని వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. భవిష్యత్తు లో చిట్కుల్ లోని కాలనీలు వరద ముంపు బారిన పడకుండా శాశ్వత పరిష్కారం కనుక్కోవాలని సూచించారు. అలుగులో నుంచి వచ్చే వరద నీరు నక్క వాగులోకి చేరేలా ఓపెన్ డ్రైనేజీ నిర్మించే విషయాన్ని పరిశీలించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. నీటి సమస్య పరిష్కారానికి డీపీఆర్ మరియు ప్రతిపాదనలు రూపొందించి పంపితే ప్రభుత్వం నుంచి నిధులు రప్పించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ సమస్య భవిష్యత్తులో పునరావృత్తం కాకుండా ఉండడానికి కావలసిన అన్ని జాగ్రత్తలు తీసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు.

## ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ



పటాన్చెరు: (శుభోదయం న్యూస్) వినాయక చవితి పండుగను పురస్కరించుకుని, పటాన్‌చెరు పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ వద్ద గురువారం రోజున ఎం డి ఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ గారు మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేయడం జరిగింది. 6వ సంవత్సరం ఉచితంగా మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుంది అని అలాగే, ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయకులను ఉపయోగించడం తగ్గించి, మట్టి వినాయకులను ప్రతిష్ఠించడం వల్ల పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది అని ప్రిథ్వీరాజ్ గారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టయ్య గారు, మాజీ వార్డ్ మెంబర్ ఆనంతయ్య గారు, సంతోష్, వాసు, ఎండిఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ మధు, ఎండిఆర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేము సైతం వరద బాధితులకు అండగా ఉంటాము అని ముందుకు వచ్చి సహాయం అందిస్తున్న బాపట్ల జిల్లా మాజీ సైనికులు అభినందనీయులు బాపట్ల ఎంఎల్ఏ వేగేశన నరేంద్ర వర్మ రాజు



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 6 : బాపట్ల ప్రాంతం నుండి కూడా ఇంత పెద్ద ఎత్తున మాజీ సైనికులు వరద బాధితులకు మేము సైతం అండగా ఉంటాం అని ముందుకు వచ్చి ఈరోజు షుమారు యాభై వేల రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయటం హర్షనీయమని తెలియ జేసి బాపట్ల జిల్లా మాజీ సైనికులు అభినందనీయులు అని బాపట్ల శాసన సభ్యులు శ్రీ వేగేశన నరేంద్ర వర్మ కొనియాడారు బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళీ కృష్ణ తో ఫోన్ లో మాట్లాడిన అనంతరం బాపట్ల జిల్లా కొల్లూరు ప్రాంతంలోని వరద బాధితులకు నిత్యావసర సరుకులు అందజేయమని చెప్పిన ఎంఎల్ఏ వేగేశన సూచనల మేరకు కొల్లూరు ప్రాంతంలో పంపిణీ చేయుటకు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు తో పాటు మాజీ సైనికులు బయలు దేరారు ఈ సందర్భంగా ఎంపీటీసీ




తాండ్ర సాంబశివరావు మాట్లాడుతూ దేశ రక్షణ కోసం శత్రు దేశాలతో పోరాడటమే కాకుండా ఈ విధమైన అంతర్గత విపత్తులు సంభవించి నప్పుడు సైతం భారతీయులకు అండగా ఎల్లప్పుడూ మాజీ సైనికులు అండగా ఉంటాం అనే దానికి నిదర్శనమే ఈరోజు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ అని తెలియ జేశారు ఈ కార్యక్రమానికి సహకరించిన బాపట్ల జిల్లా లోని ప్రతి మాజీ సైనికుడికి ఎంపీటీసీ తాండ్ర ధన్యవాదాలు తెలియ జేశారు నిత్యావసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం వైస్ ప్రెసిడెంట్ (రేపల్లె అసోసియేషన్ ప్రెసిడెంట్) శుభానీ బెగ్ బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేష రెడ్డి ట్రెజరర్ పువ్వాడ యల్లమంద ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు రుక్మధర రావు షేక్ కరిముల్లా పసుపులేటి ప్రసాద్ డి వెంకటేశ్వర్లు రాయి పూడి శ్రీనివాసరావు నరసింహారావు ప్రసాద్ వెంకట కృష్ణా రెడ్డి ఆడే కిషోర్ మొదలగు వారు పాల్గొన్నారు

## మట్టి గణపతి.. ప్రకృతిహితమే పండగల పరమార్థం

### ప్రొఫెసర్ సి వి నరసింహులు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సిబిఐటి చైతన్య స్పందన క్లబ్ ఆధ్వర్యంలో ఈ రోజు పర్యావరణ అనుకూల వినాయకుడు ప్రతిమలును విక్రయించారు. ఈ వచ్చిన డబ్బుతో క్లబ్ సభ్యులు వివిధ ప్రభుత్వ బడులు ఉన్నతికి సహాయం చేస్తామని మరియు ప్రభుత్వ బడులో చదువుతున్న విద్యార్థులకు సహాయం చేస్తామని క్లబ్ కన్వీనర్ డాక్టర్ ఎ వాణి , డాక్టర్ కౌస్తభ తెలిపారు. అదేవిధంగా మనమందరం మట్టి గణపతిని పూజించాలని పర్యావరణానికి హానికలిగించే చర్యలను ప్రతి మతం వ్యతిరేకిస్తుంది. ఇక భారతీయ సంస్కృతిలో ప్రకృతి ఆరాధనకే అధిక ప్రాధాన్యత ఉంది. పండగుల వెనుకున్న లక్ష్యం కూడా ఇదే. పురాతన కాలం నుంచి భారతీయుల పండగల వెనుక పరమార్ధం కూడా ఇదే. నేల-నీరు, చెట్టు - పుట్ట తదితర ప్రకృతి శక్తుల ఆరాధన మన సంస్కృతిలో భాగంగా కొనసాగుతూ వస్తోంది. ఇక, వినాయక చవితి పండుగ రోజున మట్టి గణపతిని పూజించి పర్యావరణాన్ని కాపాడుకుందాని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో చైతన్య స్పందన క్లబ్ విద్యార్ధి ప్రెసిడెంట్ శ్రీ యస్వంత్ సింహ, కళాశాల పిఆర్ఓ డాక్టర్ జిఎన్ఆర్ ప్రసాద్. శ్రీ నవీన్ తుపాకీ పాల్గొన్నారు.

## అరుదైన చిన్న పది పైసలతో అద్భుత గణనాథుణ్ణి రూపొందించి...

### భక్తిని చాటుకున్న రామకోటి రామరాజు



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): వినాయక చవితి సందర్భంగా ఆనాటి చిన్న పది పైసలు కంటికి కనిపించని 1988సంవత్సరం నాటి అరుదైన నాణాలను ఉపయోగించి అత్య అద్భుతంగా గణపతి రూపాన్ని రూపొందించి రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యకులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ భవంతుడు నాకు కల్పించిన ఈ కళతో గత 30 సంవత్సరాల నుండి ఎన్నో రకాల చిత్రాలు చిత్రించానన్నాడు. ఈ నాణాలు ఇప్పుడు మనకు దొరకవన్నారు. తొలి పూజలు అందుకునే గణనాతుడు 9రోజుల పాటు పూజిస్తారన్నారు.భక్తులు చూసి ఆనందపరవశమయ్యారు. ఇలాంటివి ఎప్పుడో చిన్నప్పుడు చూసాము ఇప్పుడు రామకోటి రామరాజు చిత్రించిన చిత్రం రూపకంగా గణనాథుణ్ణి చూడడం మా అదృష్టమని కొనియాడారు. భక్తులు అద్దాల మందిరానికి వచ్చి తిలకించి తరించారు.

## తెలంగాణ ఉద్యమకారుడు జిట్టా బాలకృష్ణారెడ్డి మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్న...

### దళిత రత్న డా. ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు




పటాన్చెరు, (శుభోదయం న్యూస్) : సంగారెడ్డి జిల్లా జిన్నారం మండల కేంద్రం రత్న డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు కవిలేకరుల సమావేశంలో మాట్లాడుతూ లోతెలంగాణ ఉద్యమకారుడు యువజన సంఘాలకు స్ఫూర్తి సామాజిక ఉద్యమ సారధి జిట్టా బాలకృష్ణారెడ్డి అకాల మరణం పట్ల దళిత రత్న డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మంచి సామాజిక తత్వం కలవాడని సమాజ శ్రేయస్సును కోరుకునే ఉద్యమ సారధి అని యువజన ఉద్యమాలకు పురుడు పోసి సామాజిక ఉద్యమ సూర్యుడని ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో యువజన సంఘాల ద్వారా వేలాది యువజనను ఐక్యం చేసి సామాజిక ఉద్యమానికి మార్గదర్శకానిచ్చిన మహోన్నమైన వ్యక్తి,యువజన సంఘాలకు యువజనలకు స్ఫూర్తి గల సామాజిక ఉద్యమ తెలంగాణ స్ఫూర్తి ప్రదాతను కోల్పోయాననిది ఆవేదన చెందారు.యువతను ఐక్యం చేసి తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నాయకుడు జిట్టా అని దళిత రత్న డాక్టర్ ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర శాఖ నాయకులు పత్రికాముఖంగా మాట్లాడుతూ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత : సీఐ కే వెంకటేశ్వరరావు

### మట్టి వినాయకుల ప్రతిమలను సీఐ చేతుల మీదుగా పంపిణీ



కందుకూరు ఆర్ సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కందుకూరు, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యత అని కందుకూరు సిఐ కే వెంకటేశ్వరరావు అన్నారు. పట్టణంలోని పెద్ద బజారుజాతిపిత మహాత్మా గాంధీ విగ్రహం వద్ద బోణాల చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వినాయక మట్టి విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పట్టణ కే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. మొదటి మట్టి విగ్రహాన్ని డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావుకు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కళ్ళు వినాయక చవితి పర్వదిన



సందర్భంగా మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా భక్తిశ్రద్ధలతో ప్రతి ఒక్కరిలో వినాయక చవితి చేసుకోవాలని సీఐ ఆకాంక్షించారు. ఇలాంటి మంచి కార్యక్రమం చేపట్టిన బోణాల చక్రవర్తి కుటుంబ సభ్యులను సిఐ అభినందించారు.అంతకుముందు



మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సిఐని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి ఇస్కాల సురేంద్ర ఆధ్వర్యంలో అల్పాహారంఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య నాయకులు మురారి శెట్టి సుధీర్,కొత్తూరి సుధాకర్ రావు, కోటా కిషోర్,చక్కా వెంకట కేశవరావు,కాకుమాని ప్రవీణ్ కుమార్, కోట వెంకట నరసింహం,తాతా లక్ష్మీనారాయణ,నల్లమల్లి వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి వరదరాజ, ఇస్కాల మధుసూదన్ రావు, ఇన్నమూరి శ్రీను,చీదెండ్ల కృష్ణ,మురారి శెట్టి చిన్ని కృష్ణ,నల్లమల్లి ప్రసాద్,ఇస్కాల సురేంద్ర,పేటేటి కృష్ణ,గుర్రం అల్లూరయ్య, కంకణాల వెంకటేశ్వర్లు తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, మరియు ప్రజా ప్రతి నిధులను కలిసిన

## పెద్దపల్లి జిల్లా గురుకుల గెస్ట్ ఫ్యాకల్టీ టీచర్స్

### ప్రజాప్రతినిధుల సహకారంతో పునరాలోచన చేసి గెస్ట్ ఫ్యాకల్టీ టీచర్స్‌ను విధుల్లోకి తీసుకోవాలని సర్క్యులర్ జారీ చేసిన గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి



రామగుండం, సెప్టెంబర్06, (శుభోదయం న్యూస్) : తెలంగాణ రాష్ట్రంలో గురుకుల కళాశాలలో గెస్ట్ ఫ్యాకల్టీ టీచర్స్‌గా విద్యా బోధనలు చేస్తున్న గెస్ట్ ఫ్యాకల్టీ టీచర్స్‌ను పక్కన పెట్టి పూర్తి స్థాయిలో రెగ్యూలర్ టీచర్స్‌ను తీసుకోవాలనే ఆలోచనతో గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి నిర్ణయం తీసుకొని గురుకుల గెస్ట్ ఫ్యాకల్టీ టీచర్స్‌ను పక్కన పెట్టారు. గురుకులాలు మార్చిలో మొదల్కెనప్పుడు మార్చి ముందే ఆలోచన చేయాల్సి ఉండగా, మధ్యలో ఆలోచన చేసి, గెస్ట్ ఫ్యాకల్టీ టీచర్స్‌ను పక్కన పెట్టడం వల్ల వారు నిరుద్యోగులు అయ్యారు. పూర్తి స్థాయిలో రెగ్యూలర్ వారు లేకపోవడంతో గురుకుల గెస్ట్ ఫ్యాకల్టీ టీచర్స్ ఈ సమస్యను ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, సీతక్కకు, పొంగులేటి శ్రీనివాస్‌కు, పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు, శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, విజయ రమణా రావుకు, అడ్లూరి లక్ష్మణ్



కుమార్, కవ్వంపల్లి సత్యనారాయణకు ఎక్కడ నియోజక వర్గం అక్కడ వారి ప్రజాప్రతినిధికి విషయం తెలియజేసి, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని కోరడంతో స్పందించిన ప్రజాప్రతినిధులు గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణితో పూర్తి స్థాయిలో సమాలోచన చేసి, గెస్ట్ ఫ్యాకల్టీ టీచర్స్‌కు న్యాయం చేయాలని చెప్పి, రెగ్యూలర్ టీచర్స్ లేని వద్ద గెస్ట్ ఫ్యాకల్టీ గురుకుల టీచర్స్‌కు అవకాశం ఇవ్వాలని తెలపడంతో స్పందించిన గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణి రెగ్యూలర్ గురుకుల టీచర్స్ లేని వద్ద యథావిధిగా గురుకుల గెస్ట్ ఫ్యాకల్టీ టీచర్స్‌ను తీసుకోవాలని సర్క్యులర్ జారీ చేశారు. ఈ సర్క్యులర్ పట్ల గెస్ట్ ఫ్యాకల్టీ గురుకుల టీచర్స్ స్పందించిన ప్రజాప్రతినిధులకు, గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణికి కృతజ్ఞతలు తెలియజేశారు. కృతజ్ఞతలు తెలియజేసిన వారిలో గురుకుల గెస్ట్ ఫ్యాకల్టీ లెక్చరర్స్ ఇందిరా, సంధ్య, రమాదేవి, నిర్మల, సుకన్య, సాజీద, రమేష్, శ్రీనివాస్, ఈ.రమేష్, లింగయ్య, రామకృష్ణా రెడ్డి, మహేందర్, రవీందర్, శ్రీధర్, దేవదాస్, రాజేష్, కిరణ్, అనిల్ తదితరులు, ప్రజాప్రతినిధులు, గురుకుల సెక్రటరీతోపాటు తాము విద్యార్థులకు బోధించిన క్రమశిక్షణ, చదువును దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా స్పందించిన గురుకుల పేరంట్స్ కమిటీ నాయకులకు కృతజ్ఞతల తెలిపారు. అలాగే గెస్ట్ ఫ్యాకల్టీ టీచర్స్‌ను యథావిధిగా విధుల్లోకి తీసుకున్నందుకు, వారి శ్రమను గుర్తించి వారికి న్యాయం చేసినందుకు ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి, మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, సీతక్కకు, పొంగులేటి శ్రీనివాస్‌కు, పొన్నం ప్రభాకర్ గౌడ్‌కు, శాసన సభ్యులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు, విజయ రమణా రావుకు, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కవ్వంపల్లి సత్యనారాయణకు, గురుకుల సెక్రటరీ అలుగు వర్షిణికి, రామగుండం గురుకుల కళాశాల పేరంట్స్ కమిటీ చైర్మన్ కాంపల్లి సతీష్, వైస్ చైర్మన్ బాదె క్రాంతి, ప్రధాన కార్యదర్శి మురళీధర్, సెక్రటరీ సతీష్, జాయింట్ సెక్రటరీ స్వాతి, అడ్వైజర్స్ కె.భాగ్యలక్ష్మి, తిరుమల, పల్లె శ్రీనివాస్, కన్నం సంపత్, నిర్మల, శంకర్, సోమన్న తదితరులు అభినందనలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేశారు.

## వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 6 : బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం లోని గాజుల్లంక గ్రామంలో డాక్టర్ మరియు ఇతర సిబ్బందితో మాట్లాడుతూ వరద ప్రభావిత ప్రాంతాలలో వ్యాధులు సోకకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేస్తున్న లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్.

## విస్తారా విమానంలో భద్రతా లోపాలు.. టర్కీకి మళ్లింపు




విస్తారా ముంబై-ఫ్రాంక్‌ఫర్ట్ విమానంలో భద్రతా లోపాలు తలెత్తాయి. దీంతో విమానాన్ని టర్కీకి మళ్లించారు. ముంబై నుంచి ఫ్రాంక్‌ఫర్ట్‌కు వెళ్లాల్సిన 27 విమానం భద్రతా కారణాల దృష్ట్యా టర్కీలోని ఎర్జురం విమానాశ్రయానికి మళ్లించబడిందని ఎయిర్‌లైన్ ఎక్స్‌లో తెలిపింది.కమర్షియల్ క్యారియర్ విస్తారా భద్రతా కారణాల దృష్ట్యా ముంబై-ఫ్రాంక్‌ఫర్ట్ విమానాన్ని శుక్రవారం టర్కీకి మళ్లించిందని ఎయిర్‌లైన్ ఎక్స్‌లో పోస్ట్‌లో తెలిపింది. రాత్రి 7:05 గంటలకు ఎర్జురం విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేయబడిందని ఎయిర్‌లైన్స్ వెల్లడించింది. విమానంలో ఎలాంటి భద్రతా కారణాలు తలెత్తాయన్న విషయాన్ని మాత్రం ఎయిర్‌లైన్స్ వెల్లడించలేదు. ప్రయాణికులు సురక్షితంగా ఉన్నారని స్పష్టం చేసింది. అయితే దీనిపై మరింత సమాచారం రావాల్సి ఉంది.విమానయాన సంస్థ ప్రతినిధి మాట్లాడుతూ.. విమానంలోని సిబ్బంది భద్రతా ఆందోళనను గుర్తించారని, ఆ తర్వాత సంబంధిత అధికారులు అప్రమత్తమయ్యారని చెప్పారు. సిబ్బంది భద్రతా లోపాలను గుర్తించిన తర్వాతే విమానాన్ని టర్కీకి మళ్లించినట్లు వెల్లడించారు. ప్రోటోకాల్ ప్రకారం సంబంధిత అధికారులు అప్రమత్తం అయ్యారని.. సురక్షితంగా విమానం ల్యాండ్ అయిందని తెలిపారు. ప్రయాణికుల భద్రతే తమ ప్రాధాన్యత అని చెప్పుకొచ్చారు. భద్రతా తనిఖీలకు ఏజెన్సీలకు సహకరిస్తామని చెప్పారు.ఈ మధ్య విమానాలు గగనతలంలో ఇబ్బందులకు గురవుతున్నాయి. ఆ మధ్య ఓ విమానం భారీ కుదుపులకు గురైంది. దీంతో ప్రయాణికులు బెంబేలెత్తిపోయారు. వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడిపోయాయి. పలువురు గాయపడ్డారు. ఈ పరిణామంతో ప్యాసింజర్స్ షాక్‌కు గురయ్యారు. తాజాగా విస్తారా విమానంలో కూడా సమస్యలు తలెత్తినట్లుగా కనిపిస్తోంది. అయితే దీనిపై ఎయిర్‌లైన్స్ సమాచారం ఇవ్వాల్సి ఉంది.

## ఉపాధ్యాయులకు ఆట పోటీలు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేసిన యాజమాన్యం



తనకల్లు, (శుభోదయం న్యూస్): ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు శ్రీ శారద విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో కరస్పాండెంట్ సనత్ కుమార్ అధ్యక్షతన ఆట పోటీలు



నిర్వహించారు. గెలుపొందిన ఉపాధ్యాయులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సనత్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులకు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా దృఢంగా ఉండాలని ఉపాధ్యాయులకు ఆట పోటీలు నిర్వహించినట్లు వారు అన్నారు. అన్ని వృత్తుల్లో కెల్లా ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, సమాజంలో మంచి పేరును కీర్తి ప్రతిష్టలను తీసుకొని వస్తుందని, బావి భారత పౌరులను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయ వృత్తి దోహదం చేస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ సిద్ధారెడ్డి, చైర్ పర్సన్ శ్రీవాణి ప్రధానోపాధ్యాయుడు ప్రసాద్ మరియు ఉపాధ్యాయులు రవీంద్ర , రవిబాబు, సుజాత శ్రీనివాసులు, నజీర్ మహమ్మద్, నరసింహులు పాల్గొన్నారు.

## కందుకూరు నియోజకవర్గ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు

ఇంటూరి నాగేశ్వరరావు, కందుకూరు శాసనసభ్యులు



కందుకూరు ఆర్ సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):మన మొదటి పూజలన్నీ గణనాథుడికే. విఘ్నాలను తొలగించే ఆ వినాయకుడి ఆశీస్సులతో, మీరు చేపట్టే ప్రతి పని సంపూర్ణంగా విజయవంతం కావాలని ప్రార్థిస్తున్నాను. ఏకదంతుడి కృపతో మీ జీవితాల్లో సుఖ సంతోషాలు నిండాలి. క్షేమ స్థైర్య ఆయురారోగ్యాలను బొజ్జగణపయ్య మీకు చేకూర్చాలి. బంధుమిత్రులతో కలసి ఆనందోత్సాహాలతో పండుగను జరుపుకోవాలని కోరుకుంటూ.... మీ అందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను.

## నిత్యావసర సరుకుల పంపిణీ





బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 6 : బాపట్ల జిల్లా వేమూరు నియోజకవర్గం కొల్లూరు మండలం లోని చింతల్లంక పెదలంక గ్రామలలో నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్.

# వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు









ప్రకాశం జిల్లా బ్యూరో, (శుభోదయం న్యూస్):కనిగిరి నియోజకవర్గ ప్రజలకు రాష్ట్ర టిడిపి కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నరసాపురం ఎంపీటీసీ బొల్లా నరసింహారావు,పట్టణ మాజీ సర్పంచ్ డివి మనోహర్, టిడిపి నాయకులు









ఆకుపాటి వెంకటేష్, ఆర్యవైశ్య ప్రముఖులు టిడిపి నాయకులు పందిటి హరీష్ , టిడిపి సీనియర్ నాయకులు సయ్యద్ అమీర్ బాబు, సీనియర్ నాయకులు షేక్





షంషూర్, తెలుగు యువత అధ్యక్షులు తడికమల్ల సుబ్బారావు, ముస్లిం మైనార్టీ నాయకులు కోడిగుంపల నాయబ్ రసూల్ వినాయక చవిత శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరూ మట్టి ప్రతిమలను పూజించాలని, ప్రకృతిని రక్షించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. మట్టి ప్రతిమలను పూజించి నవరాత్రుల అనంతరం వాటిని చెరువులు, కుంటలు, నదుల్లో పూజాపత్రితో పాటు కలపడం వలన జలాలు శుద్ధి అవుతాయని, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో తయారు చేసిన పెద్ద పెద్ద విగ్రహాలను జలవనరుల్లో కలిపితే నీటి కాలుష్యం ఏర్పడుతుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి ఒక్క కుటుంబం వినాయక చవితి పండుగను ఆనందంగా, ఆహ్లాదంగా జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు.

# చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన మోత్కూర్ పోలీసులు... ఇద్దరు స్నాచర్లు అరెస్టు, మూడున్నర తులాల గోల్డ్ రికవరీ.... ఒక కారు, రెండు ఫోన్లు సీజ్...




అడ్డగూడూర్, ( శుభోదయం న్యూస్) : చైన్ స్నాచింగ్ కేసులో ఎలాంటి ఆధారాలు లభించకున్నా ఎంతో చాకచక్యంతో రామన్నపేట సిఐ వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో మోత్కూరు పోలీసులు కేసు ఛేదించి ఇద్దరు దొంగలను అరెస్టుచేశారు. మోత్కూరు పోలీస్ స్టేషన్ లో శుక్రవారం రామన్నపేట సీఐ నిగిడాల వెంకటేశ్వర్లు ఇద్దరు దొంగలను మీడియా ముందు ప్రవేశపెట్టివివరాలు వెల్లడించారు. అడ్డగూడూరు మండల కేంద్రానికి చెందిన వృద్ధ దంపతులు ఆసర్ల మల్లయ్య, నత్తమ్మ టీవీఎస్ ఎక్సల్ పై గత నెల 29నమోత్కూరు మండలం ముశిపట్ల గ్రామంలోని తన బిడ్డ వద్దకు వెళుతుండగా మోత్కూరు మండలం అనాజిపురం, ముశిపట్ల గ్రామాల మధ్యకలిమెకుంట వద్ద కారులో వచ్చిన ఇద్దరు దొంగలు వారిని అడ్డగించి సత్తమ్మ మెడలో ఉన్న మూడున్నర తులాల బంగారు పుస్తెలతాడునులాక్కుని పరారయ్యారు. సంఘటనా స్థలంలో ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో ఆరుగురు పోలీసులతో టీం ఏర్పాటు చేసి గాలించగాసిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలం పెద్దచీకోటి గ్రామానికి చెందిన పున్న రవి, యాదాద్రి జిల్లా మల్లాపూర్ గ్రామానికి చెందిన చింతల చందులనుఅరెస్టు చేశారు. వారిని విచారించగా నేరం అంగీకరించారు. చౌటుప్పల్, అబ్దుల్లాపూర్ మెట్, సిద్ధిపేటలో ఈ ఇద్దరు దొంగలపై కేసులునమోదయ్యాయని, సిద్ధిపేట జైలులో ఇద్దరికి పరిచయం ఏర్పడటంతో ఇద్దరు కలిసి దొంగతనాలకు పాల్పడుతున్నారని, ప్రేమ జంటలనుబెదిరించి దోపిడీలు చేయడం, ఒంటరిగా ఉన్న మహిళల మెడలోంచి బంగారు చైన్లు దొంగతనం చేస్తున్నారని, దొంగతనం చేసే ప్రాంతాల్లోఐదారుసార్లు రెక్కీ నిర్వహించి దొంగతనాలకు పాల్పడుతున్నారని సీఐ తెలిపారు. వారి నుంచి మూడున్నర తులాల పుస్తెలతాడు రికవరీ చేసి, ఒకకారు, రెండు సెల్ ఫోన్లు సీజ్ చేసి ఇద్దరు దొంగలను కోర్టుకు రిమాండ్ చేసినట్టు చెప్పారు. చైన్ స్నాచర్లను ఎంతో కష్టపడి పట్టుకున్న కానిస్టేబుళ్లు నవీన్, ప్రవీణ్, వినోద్, శివ, శంకర్, శివకృష్ణలను అభినందించి రివార్డ్ అందజేశారు. మోత్కూరు ఎస్ఐ దొమ్మేటి నాగరాజు, ఏఎస్ఐలు శ్రీనివాస్,వెంకటయ్య, హెడ్ కానిస్టేబుల్ నర్సింహ ఆయన వెంట ఉన్నారు.

## లండన్‌కు రాహుల్ ప్రయాణం...అట్నుంచి అమెరికాకు



న్యూఢిల్లీ: కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ శుక్రవార రాత్రి 1.50 గంటలకు లండన్‌కు బయలుదేరుతున్నారు. ఫ్లైయిట్ బీఏ-142లో రాహుల్ లండన్‌కు వెళ్తారని, లండన్ పర్యటన అనంతరం అమెరికా వెళ్తారని పార్టీ విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.లోక్‌సభలో విపక్ష నేతగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత రాహుల్ గాంధీ విదేశాల్లో పర్యటించనుండటం ఇదే ప్రథమం.రాహుల్ గాంధీ సెప్టెంబర్ 8 నుంచి 10 వరకూ అమెరికాలో పర్యటించనున్నట్టు కాంగ్రెస్ ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ శామ్ పిట్రోడా ఇటీవల ఒక వీడియో విడుదల చేశారు. సెప్టెంబర్ 8న ఢల్లాస్, 9-10 తేదీల్లో వాషింగ్టన్ డీసీలో పర్యటిస్తారని ఆయన వెల్లడించారు. రాహుల్ గాంధీ విపక్ష నేతగా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఆయనతో ముఖాముఖీ కోరుతూ ఇండియన్ ఓవర్సీస్ చైర్మన్‌గా ఉన్న తనకు 32 దేశాలకు చెందిన భారతీయ దౌత్యవేత్తలు, విద్యావేత్తలు, వ్యాపారులు, నేతలు, అంతర్జాతీయ మీడియా, ఇతరుల నుంచి విజ్ఞప్తులు వెల్లువెత్తాయని, ఈ నేపథ్యంలో స్వల్ప పర్యటన కోసం రాహుల్ అమెరికా వస్తున్నారని వివరించారు.రాహుల్ అమెరికా పర్యటన విజయవంతం చేయడానికి తామంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నామని చెప్పారు.

## రాష్ట్ర ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు : సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్ : వినాయక చవితి పర్వదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. వాడ వాడల వెలిసే గణేష్ మండపాలలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించాలన్నారు.ఈ నవరాత్రుల సందర్భంగా హైదరాబాద్ సహా అన్ని జిల్లా కేంద్రాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులను అప్రమత్తం చేశారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీస్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ ఏడాది వినాయకుని మండపాలకు ప్రభుత్వం ఉచిత విద్యుత్ అందిస్తుందని సీఎం ఇప్పటికే ప్రకటించారు.